# మేకార్తి దినపత్రిక

PRGI NO: TGTEL/25/A2356



జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083



మంగళవారం 18-11-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 73 | WWW.MEKARTHI DINAPATRIKA.COM


## బిజీ బిజీగా ఇస్రో..

### చంద్రయాన్, గగన్‌యాన్‌లపై కీలక అప్‌డేట్





## వైట్ కాలర్ టెర్రరిజం..

### హరియాణా వైద్యురాలి అరెస్టు





### దిల్లీ పేలుడు, వైట్ కాలర్ టెర్రరిజంపై గాలింపు చర్యలు

- హరియాణాకు చెందిన వైద్యురాలు ప్రియాంక శర్మను జమ్మూ కశ్మీర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.
- ఆమె జమ్మూ కశ్మీర్‌లోని ఓ ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్నారు.
- నిషేధిత ఉగ్ర సంస్థలతో సంబంధాలున్నట్లు ఇటీవల అరెస్టు అయిన వైద్యుడు అదీల్ అహ్మద్‌తో ఆమెకు పరిచయం ఉంది.
- అనంత్‌నాగ్‌లోని ఆమె వసతి గృహంపై దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు.
- మరిన్ని వివరాల కోసం ఆమె మొబైల్ ఫోన్, సిమ్ కార్డును ఫోరెన్సిక్ బృందాలు పరిశీలిస్తున్నాయి.

## నవంబరు 18న శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల ఫిబ్రవరి కోటా విడుదల



- భక్తుల సౌకర్యార్థం ఫిబ్రవరి నెలకు సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవల కోటాను ఈ నెల 18వ తేదీ ఉదయం 10 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

పేజి 2లో

## రేపు, ఎల్లుండి పలు ప్రాంతాలకు భారీ వర్ష సూచన



నైరుతి బంగాళాఖాతంలో శ్రీలంక తీరంలో శనివారం అల్పపీడనం ఏర్పడింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. వీటి ప్రభావంతో బుధవారం వరకూ తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో, సోమ, మంగళవారాల్లో ఏపీలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని భారత వాతావరణ విభాగం తెలిపింది. సోమవారం శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు,

పేజి 2లో

## తెలంగాణ రాష్ట్రానికి ఫోర్త్ వండర్‌గా రామోజీఫిల్మ్‌సిటీ:

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రానికి ఫోర్త్ వండర్‌గా రామోజీఫిల్మ్‌సిటీ నిలిచిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రామోజీ గ్రూప్ సంస్థలు తెలంగాణకు గర్వకారణంగా నిలిచాయని పేర్కొన్నారు. ఆదివారం రామోజీ ఎక్సలెన్స్ జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "రామోజీ అవార్డుల ఆలోచన చేసిన ఆయన కుటుంబ సభ్యులను అభినందిస్తున్నా. రామోజీ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని వారు భావించడం ప్రశంసనీయం. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరమంటే నాలుగు అద్భుతాలు గుర్తొస్తాయి. అందులో మొదటిది ఛార్మినార్, రెండోది గోల్కొండ, మూడోది హైటెక్ సిటీ, నాలుగు.. రామోజీ ఫిల్మ్‌సిటీ. తెలుగు సినీ పరిశ్రమ నంది అవార్డులతో మొదలై.. ఆస్కార్ అవార్డుల వరకు ఎదిగిందంటే ఈ ప్రాంతంలో కట్టిన స్టూడియోలతో పాటు రామోజీ ఫిల్మ్ సిటీ కూడా ఎంతో తోడ్పాటునందించింది."ఈనాడు దిన పత్రిక 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఉదయం లేవగానే ఈనాడు పేపర్ చదవడం.. రాత్రి ఈటీవీ న్యూస్ చూసి నిద్రపోవడం రామోజీరావు తెలుగు ప్రజలకు అలవాటుగా మార్చారు.



మిగతాది 2లో

## రాజ్యాంగాన్ని అంబేడ్కర్ ఓ స్థిర పత్రంగా భావించలేదు:

### సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్

అమరావతి: ప్రాథమిక హక్కులకు భంగం కలిగితే కోర్టులను ఆశ్రయించే హక్కు రాజ్యాంగం కల్పించిందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏపీ హైకోర్టు న్యాయవాదుల ఆధ్వర్యంలో మంగళగిరిలో కార్యక్రమం నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. "సాంఘిక ఆర్థిక న్యాయ సాధన కోసం రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలను పొందుపరిచారు. రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభకు అప్పగిస్తూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చేసిన ప్రసంగం..

పేజి 2లో



## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే.. రైతులకు ఇబ్బందులు: హరీశ్‌రావు



సంగారెడ్డి: కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తెలంగాణ వ్యాప్తంగా రైతులు ఇబ్బందుల్లో పడ్డారని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. 85 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం.. ఇప్పటి వరకు కేవలం ఐదారు లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసిందన్నారు. వాటిలో కొన్ని బిల్లులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం మల్లారం గ్రామంలోని వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.

## రాజ్‌భవన్‌లో ఉపరాష్ట్రపతికి తేనీటి విందు.. హాజరైన సీఎం, కేంద్రమంత్రులు



హైదరాబాద్: ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ హైదరాబాద్ పర్యటన సందర్భంగా రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తేనీటి విందు ఏర్పాటు చేశారు. గవర్నర్ తేనీటి విందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ తదితరులు హాజరయ్యారు. అంతకు ముందు బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్, సీఎం.. ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు స్వాగతం పలికారు.

## సవాల్‌ను స్వీకరించి..

### ఇమ్మడి రవితోనే ఐబొమ్మ, బప్పం టీవీ వెబ్‌సైట్లు క్లోజ్!

హైదరాబాద్: పైరసీ సినిమాలకు వేదికగా మారిన ఐబొమ్మ, బప్పం టీవీ వెబ్‌సైట్లను సైబర్ క్రైమ్ పోలీసులు మూసివేయించారు. శనివారం అరెస్టయిన ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవితోనే వాటిని క్లోజ్ చేయించారు. వెబ్ లాగిన్స్, సర్వర్ వివరాలతో మూసివేశారు. 'నా వద్ద కోట్ల మంది డేటా ఉంది. ఈ వెబ్‌సైట్ మీద ఫోకస్ చేయటం ఆపండి' అంటూ గతంలో అతడు పోలీసులకు సవాల్ విసిరినట్లు సామాజిక మాధ్యమాల్లో ఓ లేఖ చక్కర్లు కొట్టింది. ఈ నేపథ్యంలో ఆ సవాల్‌ను స్వీకరించి ఇమ్మడి రవితోనే పోలీసులు ఆయా వెబ్‌సైట్లను క్లోజ్ చేయించడం గమనార్హం.



# సంపాదకీయం

## బీహార్ ఫలితాలు ఏం చెబుతున్నాయి?

బీహార్ ఎన్నికల్లో బిజెపి, జెడియు ఎన్‌డిఎ కూటమి అసాధారణ ఆధిక్యతతో అధికారం నిలబెట్టుకుంది. 2020 ఎన్నికల్లో అతి పెద్ద పార్టీగా దరిదాపులకు చేరడమేగాక 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆధిక్యతతో పట్టు ప్రదర్శించిన ఆర్.జె.డి, కాంగ్రెస్, వామపక్షాల మహాగట్బంధన్ (ఎం.జి.బి)కు దారుణమైన ఎదురుదెబ్బ తగిలింది. ఎన్.డి.ఎ విజయం గురించి అంచనాలు చెప్పిన ఏ ఎగ్జిట్ పోల్ కంటే కూడా ఊహించని స్థాయిలో అధికంగా సీట్లు వస్తే, ఎం.జి.బి కి ఏ ఒక్కరు చెప్పిన దానికన్నా తక్కువగా సీట్లు వచ్చాయి. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ అనూహ్యమైన రీతిలో అయిదోసారి విజయం సాధించి పదోసారి ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. నితీష్ ఈ ఇరవై ఏళ్లలో అయిదుసార్లు అటూ ఇటూ మారిన మాట అటుంచి తిరుగులేని నాయకుడుగా ఆవిర్భవించాడనే ప్రచారం నడుస్తున్నది. నితీష్ కుమార్ తన 'ఎక్స్'లో మోడీకి సాష్టాంగ ప్రణామం చేస్తున్నట్టు ట్వీట్ చేయడం కొసమెరుపు. గతంలోనూ మోడీకి పాదాభివందనాలు చేసిన నితీష్ ఈ విధంగా 'ఎక్స్'లోనూ సంచలనం సృష్టించారన్నమాట. ప్రధాని మోడీ బిజెపి కేంద్రంలో విజయోత్సవ ప్రసంగం చేస్తూ తమ తదుపరి టార్గెట్ బెంగాల్ కైవశం అని ప్రకటించారు. వ్యక్తిగతంగానూ, పార్టీ పరంగానూ అగ్ర స్థానాన వున్న రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్.జె.డి) నాయకుడు తేజస్వి యాదవ్ ఓట్ల పరంగా తన ప్రథమ స్థానాన్ని నిలబెట్టుకున్నా సీట్లలో గతంలో వచ్చిన దాంట్లో సగంకన్నా పడిపోయింది. ఆయనతో జత కట్టిన కాంగ్రెస్ ఎన్నడూ లేనంత తక్కువ స్థానాలు తెచ్చుకున్నది. అందరినీ గెలిపించే ఎన్నికల వ్యూహకర్త, బీహారీయుడు ప్రశాంత్ కిశోర్ స్థాపించిన 'జన్ సురాజ్ పార్టీ' ఖాతా తెరవలేకపోయింది. లౌకిక వామపక్ష శక్తులకు ఈ ఫలితాలు నిరుత్సాహం కలిగించం ఒకటైతే కాంగ్రెస్‌ను నిర్ఘాంతపరిచాయి. ఎన్నికల కమిషన్ 'సర్'కు తొలి రంగస్థలంగా మారిన బీహార్‌లో%ొ%ఆ విషయమై కేసు సుప్రీంలో తుది పరిష్కారం కాకుండానే%ొ%పోరాటం ముగిసిపోయింది. ఎన్నికల ప్రకటనకు ఆరు నెలల ముందే ఆపరేషన్ సిందూర్‌పై తొలి ప్రకటన బీహార్‌లో వెలువడగా తుది దశ పోలింగ్‌కు ముందు రోజే ఎర్రకోట ముందు కారు విస్ఫోటనం కలవరం సృష్టించింది.

ఎం–వై జపం..మత రాజకీయం..

సమీక్షలు, విశ్లేషణలు ఏమైనప్పటికీ ఎన్నికల తీర్పును స్వీకరించి తగు పాఠాలు నేర్చుకోవడమే రాజకీయ పార్టీల, ప్రజల కర్తవ్యం. ఎన్నికల ప్రకటన ఇప్పుడో అప్పుడో అంటుండగా నితీష్ మహిళలకు పది వేల రూపాయల సహాయం అందించడం చాలా ప్రభావంగా చూపించడం సహజమే. దానికి ఎన్నికల సంఘం ఎలాంటి అభ్యంతరం చెప్పకపోవడం కూడా విశేషమే (ఎందుకంటే తమిళనాడులో లోగడ కొన్ని పథకాలు చేయబోతే అనుమతి నిరాకరించిన ఉదాహరణ వుంది.). మద్య నిషేధం కారణంగానూ ఆయన మహిళా ఓటర్లలో సదభిప్రాయం పొందినట్టు కనిపిస్తుంది. నితీష్‌కు మహిళలు, తేజస్వికి యువత ఓట్లు వేస్తారని భావించారు. ముస్లిం యాదవ్ (ఎం–వై) అనే ఫార్ములాను మహిళ–యువగా మార్చి చూపారు. నిజానికి నిరుద్యోగం, వలస బతుకులు రెండు తరగతులపైనా తీవ్రంగానే ప్రభావం చూపుతాయిగానీ బీహార్ రాజకీయ కథనం అలా నడుస్తూ వచ్చింది. ఓట్ల పరంగా 'సర్', పథకాల పరంగా 10 వేల వ్యవహారం రెండూ ఎన్నికల నేపథ్యంలోనే జరిగాయి. పాకిస్తాన్‌తో ఘర్షణ, మతవాద ప్రచారం భారీ ఎత్తున సాగింది. అందులోనూ స్వయంగా ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా అందుకు బాధ్యత తీసుకున్నారు. వలసల నివారణ, పేదరికం, భూ సమస్యలు, అత్యాచారాలతో సహా ప్రజా సమస్యలపై ఎం.జి.బి చేసిన ప్రచారం వీటి చాటున కొట్టుకుపోయింది. కేంద్రంలో మోడీ, పక్కనే యు.పి లో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం వుండగా ఉత్తరాదిన క్రమేణా హిందూత్వ రాజకీయాల పట్టు పెరుగుతున్నదనే నిజం కూడా బీహార్ ఫలితంలో ప్రతిబింబించింది. దానికి మరింత ఆజ్యం పోసేందుకు మజ్లిస్ రంగంలోకి దిగి ఆ ఓట్లు ఎం.జి.బి కి రాకుండా చేసింది. తనూ ఐదు స్థానాలు పొందింది. రెండు కూటములలోనూ చేరని పార్టీలు ఈ విధంగా పది శాతం వరకూ ఓట్లు తెచ్చుకోవడం ఫలితాన్ని చాలా ప్రభావితం చేసింది. వీటిలో కొన్ని పరోక్షంగా బిజెపి తో చేతులు కలిపాయి.

### ఎం.జి.బి పొరబాట్లు

ఎం.జి.బి వైపు నుంచి చూస్తే సీట్ల సర్దుబాటుకు తుది ప్రకటనకు అంతులేని ఆలస్యం జరిగింది. ఇందుకు మూడు పార్టీలు బాధ్యత వహించవలసి వుంటుంది. నిజానికి

# రేపు, ఎల్లుండి పలు ప్రాంతాలకు భారీ వర్ష సూచన

మొదటి పేజీ తరువాయి

తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు, ప్రకాశం, వైఎస్సార్ కడప జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది.

మంగళవారం నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు, ప్రకాశం, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని అంచనా వేస్తోంది.

అల్పపీడనం ప్రభావంతో దక్షిణ కోస్తా తీరం వెంబడి గంటకు 35 నుంచి 55 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. సోమవారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించింది.

ఈ నెల 21 నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశముంది. దీని ప్రభావంతో 24 నుంచి 27 వరకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు.

అరకులో 7 డిగ్రీల ఉష్ణోగ్రత..

రాష్ట్రంలో చలి తీవ్రత కొనసాగుతోంది. తెలంగాణ, ఒడిశా సరిహద్దుల్లోని పలు ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులో శుక్రవారం రాత్రి అత్యల్పంగా 7 డిగ్రీలు నమోదైంది. అదే జిల్లాలోని డుంబ్రిగుడలో 7.6, హుకుంపేట, ముంచంగిపుట్టులో 8.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# వైట్ కాలర్ టెర్రరిజం..

మొదటి పేజీ తరువాయి

దిల్లీ పేలుడు ఘటన తో అప్రమత్తమైన భారత బలగాలు దేశవ్యతిరేక శక్తుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నాయి. వైట్ కాలర్ టెర్రరిజంపైనా దృష్టి సారించాయి. ఈ క్రమంలోనే జమ్మూ కశ్మీర్‌లోని ఓ ప్రభుత్వ ఆస్పత్రిలో పని చేస్తున్న హరియాణాకు చెందిన వైద్యురాలు ప్రియాంక శర్మను అదుపులోకి తీసుకున్నట్లు అక్కడి పోలీసులు వెల్లడించారు. నిషేధిత జైషే మహ్మద్, అన్సార్ గజ్‌వత్ ఉల్ హింద్ ఉగ్ర సంస్థలతో సంబంధమున్న అదీల్ అహ్మద్, ముజమ్మిల్ షకీల్, షాహిన్ అనే ముగ్గురు వైద్యులను ఇటీవల అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వారిలో ఒకరైన అదీల్ అహ్మద్‌తో ఆమెకు పరిచయం ఉన్నట్లు పేర్కొన్నారు.

అనంత్‌నాగ్‌లో ప్రియాంక ఉంటున్న వసతి గృహంపై దాడి చేసి, ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి ఆమె మొబైల్ ఫోన్, సిమ్ కార్డును ఫోరెన్సిక్ బృందాలు పరీక్షిస్తున్నాయన్నారు. దాదాపు 200మంది కశ్మీర్ వైద్యులపైన, దేశవ్యాప్తంగా ప్రముఖ నగరాల్లోని కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో చదువున్న కశ్మీర్ విద్యార్థులపైనా నిఘా పెట్టినట్లు తెలిపారు.

**ప్రజలపైకి 'మదర్ ఆఫ్ సైతాన్'.. ఉగ్ర డాక్టర్ల కుట్ర..!**

ఎర్రకోటకు అతి సమీపంలో కారులో సంభవించిన భారీ పేలుడుతో దేశ రాజధాని నగరం దిల్లీ ఉలిక్కిపడింది . ఈ పేలుడుకు కారణమైన ఐ20 కారు నడిపిన వ్యక్తిని డాక్టర్ ఉమర్ నబీ అని పోలీసులు గుర్తించారు. అనంతరం అతడితో సంబంధమున్న ఐదుగురు వైద్యులను అదుపులోకి తీసుకున్నారు. వారందరికీ ఉగ్రసంస్థలతో సంబంధాలు ఉన్నట్లు తేలడంతో వారితో కలిసి చదువుకున్న, పని చేస్తున్న ఇతర డాక్టర్లపైనా నిఘా పెట్టారు. ఉగ్ర కుట్రలో ఫరీదాబాద్‌లోని అల్–ఫలా యూనివర్సిటీ సిబ్బంది పాత్ర ఉండడం, నిందితులకు సంబంధించిన మరో కారు కూడా అక్కడే లభ్యం కావడంతో క్యాంపస్‌లో భద్రత కట్టుదిట్టం చేయడంతోపాటు ముమ్మర తనిఖీలు చేపట్టారు. అదే కళాశాలలో చదివిన మరో ఇద్దరిని శనివారం ఎన్‌ఐఏ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

# రాజ్యాంగాన్ని అంబేడ్కర్ ఓ స్థిర పత్రంగా భావించలేదు:

మొదటి పేజీ తరువాయి



ప్రతి న్యాయవాదికి కంఠోపాఠం కావాలి. రాజ్యాంగాన్ని అంబేడ్కర్ ఓ స్థిర పత్రంగా చూడలేదు. కాలానుగుణంగా మార్పులు అవసరమనే భావించారు. అంశం ప్రాధాన్యతను బట్టి సవరణ విధానాలను పొందుపరిచారు. కొన్ని అంశాల్లో సవరణ సులభం.. కొన్ని అంశాల్లో చాలా కఠినం. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన మరుసటి ఏడాదే రిజర్వేషన్ల అంశంపై మొదటి సవరణ చేసుకున్నాం. రాజ్యాంగ సవరణ అంశంపై కేంద్రానికి, సుప్రీంకోర్టుకు మొదట్లో కొంత ఘర్షణ వాతావరణం ఏర్పడింది. కేశవానంద భారతి కేసులో రాజ్యాంగం మౌలిక స్వరూపాన్ని సవరించరాదని సుప్రీంకోర్టు చెప్పింది. 1975 వరకు ఆదేశిక సూత్రాల కంటే ప్రాథమిక హక్కులకే ఎక్కువ ప్రాధాన్యత ఉండేది. కేశవానంద భారతి కేసు తర్వాత ప్రాథమిక హక్కులతో పాటు ఆదేశిక సూత్రాలకూ సమ ప్రాధాన్యం దక్కింది. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా గతేడాది ఏడుగురు జడ్జిల సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు ఇచ్చింది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలోనూ క్రీమీలేయర్ విధానం ఉండాలన్నది నా అభిప్రాయం. పని ప్రదేశాల్లో మహిళలపై వివక్ష ఉండరాదని విశాఖ కేసు తీర్పులో సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. కొన్నేళ్లుగా మహిళలు న్యాయ విద్యలో బాగా రాణిస్తున్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల పట్ల ప్రజలకు అవగాహన ఉండాలి" అని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు.

# నవంబరు 18న శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల ఫిబ్రవరి కోటా విడుదల

మొదటి పేజీ తరువాయి

తిరుమల: భక్తుల సౌకర్యార్థం ఫిబ్రవరి నెలకు సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవల కోటాను ఈ నెల 18వ తేదీ ఉదయం 10 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. వీటి ఎలక్ట్రానిక్ లక్కీడిప్ కోసం 20న ఉదయం పది గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. అంగప్రదక్షిణ టోకెన్లను ఇదే విధానంలో నమోదు చేసుకున్నాక ఎలక్ట్రానిక్ డిప్ ద్వారా జారీచేస్తారు. లక్కీడిప్‌లో టికెట్లు పొందిన భక్తులు 22వ తేదీ మధ్యాహ్నంలోపు సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది. 21న ఉదయం పది గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవా టికెట్లు, వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటా మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు. 24న ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శన టికెట్ల కోటా, మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్ల కోటాను విడుదల చేస్తారు. 25న ఉదయం పదింటికి ప్రత్యేక ప్రవేశ దర్శనం రూ.300 టికెట్ల కోటా, మధ్యాహ్నం మూడింటికి అద్దె గదుల బుకింగ్ కోటా అందుబాటులో ఉంటుంది. భక్తులు https://ttdevasthanams.ap.gov.in లో మాత్రమే ఆర్జితసేవలు, సేవా టికెట్లను బుక్ చేసుకోవాలని తితిదే సూచించింది.

# సవాల్‌ను స్వీకరించి..

### ఇమ్మడి రవితోనే ఐబొమ్మ, బప్పం టీవీ వెబ్‌సైట్లు క్లోజ్!

మొదటి పేజీ తరువాయి

ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్ట్

ఇమ్మడి రవి వద్ద స్వాధీనం చేసుకున్న వందల హార్డ్ డిస్క్‌లను పోలీసులు విశ్లేషిస్తున్నారు. నిందితుడి బ్యాంక్ ఖాతాల వివరాలను పరిశీలిస్తున్నారు. ఇమ్మడి రవిని కస్టడీకి తీసుకుని మరిన్ని వివరాలు సేకరించాలని భావిస్తున్నారు. సోమవారం నాంపల్లి కోర్టులో కస్టడీ పిటిషన్‌ను పోలీసులు దాఖలు చేయనున్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే.. రైతులకు ఇబ్బందులు: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. దాదాపు రూ.1200 కోట్ల వరకు %మీెూ% పెండింగ్ లో ఉంది. దాదాపు రూ.200 కోట్ల వరకు బోనస్ పెండింగ్‌లో ఉందని చెప్పారు. గత యాసంగి బోనస్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడ్ల కొనుగోలును వేగవంతం చేయాలన్నారు." మక్క రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. రాష్ట్రంలో మక్క కొనుగోళ్లను ఆలస్యం చేశారు. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షల ఎకరాల్లో మక్కలు పండించారు. ఇక పత్తి విషయానికొస్తే ఎకరానికి 7 క్వింటాళ్ల పత్తి మాత్రమే కొంటామంటే ఎలా? కొన్ని జిల్లాల్లో ఎకారానికి 11, 12 క్వింటాళ్ల పత్తి పండింది. వాళ్లు మిగతా పంటను ఏం చేయాలి? పత్తి రైతులు అప్పులతో ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి ఏర్పడింది. పత్తి రైతులను కేంద్రంలోని భాజపా ప్రభుత్వం, మక్క రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బంది పెడుతున్నాయి. తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా పంటలు దెబ్బతిన్న రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేయాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# తెలంగాణ రాష్ట్రానికి ఫోర్త్ వండర్‌గా రామోజీఫిల్మ్‌సిటీ:

మొదటి పేజీ తరువాయి

రాజకీయ నాయకులకు ఈ అలవాటు వ్యసనంగా మారింది. ఉదయం నాకు ఎన్ని పత్రికలు వచ్చినా ఈనాడు పేపర్ కచ్చితంగా చదువుతా. నిఖార్సైన నిజం ఏంటో తెలుసుకోవాలంటే ఈనాడు చదవాల్సిందే. ఇంటి వద్ద ఉన్నా.. ఎక్కడికి వెళ్లినా.. రాత్రి 9గంటలకు ఈటీవీ న్యూస్ తప్పనిసరిగా చూస్తా. వాళ్ల ఆలోచనలను కాకుండా.. జరిగిన వాస్తవాలను ప్రజలకు అందించాలన్న స్ఫూర్తి .. ఈనాడు, ఈటీవీలో కనిపిస్తుంది. పొంతన లేని వివిధ రంగాల్లో ఒకే వ్యక్తి రాణించడం చాలా కష్టం. రోజుకు 18 గంటలకు శ్రమించిన రామోజీరావు.. ఏ రంగంలో అడుగు పెట్టినా నంబర్ వన్‌గా నిలిచారు" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

ఇది నాకు దక్కిన గౌరవం: గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

రామోజీరావు పేరిట ఏడు అవార్డులు ఇవ్వడం ప్రశంసనీయమని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ప్రజాసేవ కోసం రామోజీరావు ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఏడు రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు దక్కడం ఆయా రంగాల్లో వారి కృషికి గుర్తింపు అని అన్నారు. అవార్డు గ్రహీతలంతా దీనిని ఓ బాధ్యతగా గుర్తించి సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని పిలుపునిచ్చారు.

రామోజీరావు 89వ జయంతిని పురస్కరించుకొని రామోజీ ఫిల్మ్ సిటీలో ఏర్పాటు చేసిన ఈ పురస్కారాల ప్రదాన కార్యక్రమానికి భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గౌరవ అతిథులుగా తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, బండి సంజయ్, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు పూర్వ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం @ 75 : యువశక్తితో భారత్ అగ్రస్థానం







మొదటి పేజీ తరువాయి

75 ఏళ్ల భారత రాజ్యాంగంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ సదస్సుకు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్, ఏపీ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. సీఎం చంద్రబాబు సీజేఐ బీఆర్ గవాయ్కు స్వాగతం తెలిపారు. జ్యోతి ప్రజ్వలన చేసి సీజేఐ గవాయ్, ఏపీ సీజే ధీరజ్ సింగ్ ఠాకూర్, సీఎం చంద్రబాబు సదస్సును ప్రారంభించారు.

75 ఏళ్ల భారత రాజ్యాంగంపై జరిగిన సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... అమరావతిలో ఈ సదస్సు జరుగుతోందని, సీజేఐ బీఆర్ గవాయ్ కూడా మహారాష్ట్రలోని అమరావతి నుంచే వచ్చారని తెలిపారు. జస్టిస్ బీఆర్ గవాయ్ సీజేఐ స్థాయిలో ఉన్నా చాలా సింపుల్‌గా ఉంటారని, సమానత్వానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు. జస్టిస్ గవాయ్ మంచి మనస్సున్న వ్యక్తి అని, తన విధి నిర్వహణలో భాగంగా ప్రజలంతా గుర్తు పెట్టుకునేలా మంచి తీర్పులు ఇచ్చారని తెలిపారు. ఇలాంటి సందర్భంలో అంబేద్కర్ను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. తాను సీఎంగా, సీజేఐగా గవాయ్, ఏపీ సీజేగా ధీరజ్ సింగ్ ఠాకూర్ విధులను రాజ్యాంగబద్ధంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఛాయ్ వాలాగా జీవితాన్ని ప్రారంభించిన నరేంద్ర మోదీ ప్రధానిగా ఉన్నారంటే దానికి కూడా భారత రాజ్యాంగమే కారణమని తెలిపారు. ప్రధానిగా నరేంద్ర మోదీ అద్భుతమైన పనితీరు కనబరుస్తున్నారని తెలిపారు. సంస్కరణల తర్వాత ప్రజల ఆలోచనా విధానం మారిందని, పరిస్థితులు మారుతున్నాయని తెలిపారు. చాలా దేశాలు యువత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, కానీ భారతదేశానికి అలాంటి సమస్య లేదని, మన దేశంలో పెద్ద ఎత్తున మానవ వనరులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. భారతదేశాన్ని ప్రపంచంలో నెంబర్–1 స్థానంలో నిలిపేలా ప్రధాని పని చేస్తున్నారని, 2047 నాటికి ప్రపంచవ్యాప్తంగా భారతీయులు ప్రభావం చూపే స్థాయికి చేరుకుంటారని తెలిపారు.

సమాజంలో ఏమైనా తప్పిదాలు జరిగితే వాటిని సరిదిద్ది, ప్రజాస్వామ్యాన్ని రక్షించేది న్యాయ వ్యవస్థేనని తెలిపారు. సోషల్ మీడియా వచ్చాక ప్రతి ఒక్కరూ ఎడిటర్ అయిపోతున్నారని, వ్యక్తిత్వ హననాలకు పాల్పడుతున్నారని తెలిపారు. నేషన్ ఫస్ట్ అనే విధంగా అందరూ ఆలోచన చేయాలని, వన్ పర్సన్%–%వన్ ఓట్ అనేది అంబేద్కర్ ఇచ్చిన వరం అని తెలిపారు. ఓటు హక్కు విషయంలో పేద–ధనిక, లింగ బేధాలు లేని దేశంగా భారతదేశం ఉందని తెలిపారు. సోషల్ ఈక్వాలిటీ, ఎకనామిక్ ఈక్వాలిటీ ఉండే సమాజాన్ని తీర్చిదిద్దాల్సిన అవసరం కన్పిస్తోందని, ఈ రకమైన సమానత్వాన్ని సాధించడానికి పబ్లిక్ పాలసీలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఐటీని ప్రమోట్ చేయాలని విధాన నిర్ణయం తీసుకున్నామని, హైదరాబాద్ అభివృద్ధే దానికి నిదర్శనం అని తెలిపారు. ఇంకా పేద–ధనిక తారతమ్యాలు ఉన్నాయని, ఈ అంతరాలను తగ్గించేలా అందరూ ఆలోచన చేయాలని తెలిపారు. అందరికీ సమాన అవకాశాలు కలిగేలా చేయగలిగితే, ఈ తారతమ్యాలు మాయం అవుతాయని తెలిపారు. అందుకే తాను హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ రూపకల్పనకు ప్రణాళికలు రచిస్తున్నామని, దీనికి అందరి నుంచి సహకారాన్ని కోరుతున్నామని తెలిపారు. ప్రధాని మోదీ కూడా వసుధైక కుటుంబం గురించే మాట్లాడతారని, ప్రపంచంలో ఉన్న ప్రతి ఒక్కర్నీ మన కుటుంబ సభ్యులుగానే భావించాలని తెలిపారు. వసుధైక కుటుంబం భావన ఉండాలని, అలాగే ఒకరి సార్వభౌధికారంలో వేరే వారు జోక్యం చేసుకోకుండా పరిధులు దాటకుండా ఉండాలని తెలిపారు. ఈ విధానాన్ని ఎవరైనా అతిక్రమిస్తే చూస్తూ ఊరుకోవాల్సిన అవసరం కూడా లేదని, ఆపరేషన్ సింధూర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పిందని తెలిపారు. జస్టిస్ గవాయ్ లాంటి వారు దేశాభివృద్ధి కోసం నిరంతరం గైడ్ చేస్తూనే ఉండాలని తెలిపారు.

**సదస్సులో ఏపీ సీజే ప్రసంగం**

75 ఏళ్ల భారత రాజ్యాంగంపై జరిగిన సదస్సులో ఏపీ హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత చాలా మైలురాళ్లు అధిగమించామని తెలిపారు. నాడు భారతదేశాన్ని బ్రిటిష్ పరిపాలించినా, భారతీయులకు జవాబుదారీతనంగా ఉండేవారు కాదని తెలిపారు. భారతీయ సంపదను దోపిడీ చేయడంతో పాటు, అణిచివేతకు గురి చేసేలా నాటి బ్రిటిష్ పాలకులు వ్యవహరించారని, అందుకే రాజ్యాంగం గురించి, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం పెద్ద ఎత్తున పోరాటం జరిగిందని తెలిపారు. భావోద్వేగ సమయంలో సొంత రాజ్యాంగం రూపకల్పన జరిగిందని తెలిపారు. ప్రజలందరికీ సమాన అవకాశాలు, జవాబుదారీతనం ఉండేలా రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు. పేదలకు, వెనుకబడిన వర్గాలు, మైనార్టీలకు వివిధ అంశాల్లో రక్షణ కల్పించేలా రాజ్యాంగాన్ని రాశారని, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించారని తెలిపారు. జాతీయ సమగ్రత, ప్రజాస్వామ్య భావన, సోషల్ ఇంటిగ్రేషన్ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని రాజ్యాంగ రచన చేశారని తెలిపారు. 395 ఆర్టికల్స్, 22 పార్టులు, 8 షెడ్యూళ్లతో రాజ్యాంగాన్ని రచించడంతో పాటు, సమాజంలో వచ్చే మార్పులకు అనుగుణంగా సవరణలు చేసుకునే అవకాశాన్ని కల్పించారని తెలిపారు. రాజ్యాంగానికి 1951 సంవత్సరంలో తొలి సవరణ చేస్తే, ఇప్పటి వరకు 106 రాజ్యాంగ సవరణలు జరిగాయని తెలిపారు. శంకరీ సింగ్, గోలక్ నాథ్, సజ్జన్ సింగ్, ఎస్సార్ బొమ్మై, కేశవానంద భారతీ వంటి కేసులు రాజ్యాంగంలో కీలక ఘట్టాలుగా నిలిచాయని తెలిపారు. మహిళా రిజర్వేషన్ల చట్టం, వర్క్ ప్లేసులో మహిళలపై వేధింపుల నిరోధక చట్టం, లోకాయుక్త చట్టం లాంటి వాటి ద్వారా న్యాయ వ్యవస్థలో మార్పులు వచ్చాయని తెలిపారు.

# మంత్రాలను మూఢనమ్మకాలను ప్రజలు నమ్మవద్దు

**- కనువిప్పు కళాబృందంలో చేర్యాల ఎస్ఐ నవీన్.**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 17 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

సిద్దిపేట జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్ ఎమ్,విజయ్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ తెలంగాణ సాంస్కృతిక సారధి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధి కడవేర్గు గ్రామంలో కనువిప్పు కళాబృందం ద్వారా ప్రజలను చైతన్య పరచగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చేర్యాల మండల ఎస్ఐ నవీన్ హాజరై మాట్లాడుతూ,మంత్రాలు తంత్రాలు అంటూ మూఢనమ్మకాలు నమ్మవద్దని,మూఢనమ్మకాలు నమ్మి ఒకరిపై ఒకరు దాడులు చేసుకొని శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని ప్రజలకు సూచించారు, ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కు రావాలని ఇరు వర్గాలను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు,గ్రామాలలో గల్లీలల్లో సీసీ కెమెరాల ఏర్పాటు గురించి ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు సీసీ కెమెరాలు 24 గంటలపాటు ప్రజలకు సెక్యూరిటీని ఇస్తాయని తెలిపారు,మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని బ్యాంకు అధికారులు అని ఫోన్ చేస్తే నమ్మవద్దు అని అకౌంట్ డీటెయిల్స్ పర్సనల్ గుర్తుతెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దు అని ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు యువత బెట్టింగ్ లకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఆన్లైన్ గేమ్స్ ఆడి మీరు మీ కుటుంబాలను రోడ్డున పడవేయవద్దని కోరారు చిన్న చిన్న విషయాలకు



ఆత్మహత్య చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దు అని మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రతి ఒక్కరు హెల్మెట్ వాడాలని సూచించారు, యువత గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడొద్దని విలువైన జీవితాలు ఆగం చేసుకోవద్దని కోరారు,తల్లిదండ్రులు వారి పిల్లలకు బాధ్యత నేర్పించాలని ప్రజలను కోరారు,ఈ కార్యక్రమంలో సిద్దిపేట పోలీస్ కనువిప్పు బృందం,బాలు,రాజు, తిరుమల,సాంస్కృతిక సారధి టీం లీడర్,పిల్లిట్ల శ్యామ్ సుందర్,సారధి కవి గాయకులు పిన్నింటి రత్నం,సనువాల కనకయ్య,గెంటె హరిప్రసాద్,పన్నీరు శ్రీనివాస్,తండ బిక్షపతి,ఎల్ల సిద్దులు, తదితరులు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.

## తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల నిర్వహణ సంక్షేమ చట్టంపై అవగాహన సదస్సు







**మేకార్తి దినపత్రిక నవంబర్ 17 సిరిసిల్ల ప్రతినిధి**

తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం, 2007 పైన అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ టి. పర్షరాములు తెలిపారు. సోమవారం తంగళ్లపల్లి మండలంలోని మండేపల్లి గ్రామంలో ప్రభుత్వ వయో వృద్ధుల ఆశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి బి.పుష్పలత ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి/కార్యదర్శి, డిఎల్ ఎస్ ఏ శ్రీ. పి.లక్ష్మణాచారి సమన్వయంతో ఈ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భారతదేశంలోని తల్లిదండ్రులు మరియు వృద్ధాప్య సిటిజన్ల హక్కులను రక్షించడానికి ఈ చట్టం రూపొందించబడిందని అన్నారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు అందచేయడం జరిగింది. ఈ సదస్సులో లోక్ అదాలత్ సభ్యులు/న్యాయవాదులు ఆడెపు వేణు, గుర్రం ఆంజనేయులు మరియు వృద్ధాశ్రమ కో ఆర్డినేటర్ మమత, సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ.

**- జాక్ చైర్మన్ గా ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నిక.**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 17 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

కొత్తగూడెం జిల్లా కేంద్రం లో సిఈఆర్ క్లబ్ లో జరిగిన లంబాడి గిరిజన సంఘాల జేఏసీ సమావేశంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.జాక్ చైర్మన్ గా ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ను లంబాడి సంఘాలు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం జాక్ చైర్మన్ మాట్లాడుతూ జీఓ .3 స్థానంలో కొత్త జిఓ సాధన కోసం,విద్యా ఉద్యోగ రాజకీయ జిల్లా గిరిజన జనాభా ప్రతిపాదికన గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించాలని ,గోర్ బోలిని 8వ షెడ్యూల్లో చేర్చాలనీ,జిల్లా కేంద్రంలో బంజారా భవన్ నిర్మాణం,సేవాలాల్ మందిర నిర్మాణానికి మూడు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని,గిరిజన చట్టాలైన పెసా,1/70,2006 అటవీ



హక్కు చట్టం పగడ్బందీగా అమలుచేయాలని,భద్రాచలం ఆలయ కమిటీ చైర్మన్, గిరిజనులకు కేటాయించాలని ,పాల్వంచ పెద్దమ్మ తల్లి దేవాలయం చైర్మన్ స్థానిక గిరిజనులకు కేటాయించాలనీ జిల్లాలోని షెడ్యూల్ ప్రాంతాల్లో %గ్రూజ% జెడ్ పి టి సి జడ్పీ చైర్మన్ గిరిజన అభ్యర్థితో భర్తీ చేయాలనే ఉద్దేశంతో గిరిజన లంబాడి సంఘాల జాయింట్ ఆక్షన్ కమిటీ పని చేస్తుందని పిలుపునిచ్చారు. జేఏసీ చైర్మన్ గా ఎన్నుకున్నందుకు గిరిజన సంఘాల నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు న్యాయవాది ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయక్,టి టి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు డి.సురేష్ నాయక్, భారతీయ గోర్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షులు, దుర్గా ప్రసాద్, బోడ లాలు నాయక్, భట్టు జుంకీలాల్, జి వి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మూడ్ బాలాజీ నాయక్, ల. వెంకటేశ్వర్లు, లావూరి శ్రీనివాస్ భద్రంగి నాయక్, మోహన్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి రాథోడ్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు బాలాజీ నాయక్, న్యాయవాది ఎల్.రమేష్, పూర్ణ చందర్ నాయక్,బి ఎస్ ఎన్ ఎల్ అసోసియేషన్ సక్రు,టిజిటిటీఎఫ్ శంకర్ నాయక్,కిషన్.మాలు,పండిత్ పరిషత్ యూనియన్ రాంసింగ్,టీపీటీఎఫ్ హరిలాల్,గోర్ సిక్వాడీ శ్రీను,గోర్ సేన నాగేశ్వరరావు,టి తేవా హతీరామ్,సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్య శీను నాయక్ ,శీను నాయక్, సేవలాల్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు రాంబాబు నాయక్, ఎల్.వెంకటేష్,బి. నాగరాజు నాయక్, మహిళా నాయకురాలు నందిని బాయి, గోర్ సీక్ వాడి నాయకులు బొజ్జ నాయక్, శ్రీను నాయక్, వీరన్న నాయక్ , సేవ్య నాయక్, రవి భాస్కర్,మోతీలాల్ ,లచ్చు,హరి నాయక్ తదితరు నాయకులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సచ్చిదానంద ఆశ్రమం రామాలయ భూములను ప్రభుత్వం స్వాధీనం

**- హద్దులు ఏర్పాటు చేసి ఫెన్సింగ్ వేసి ప్రభుత్వ భూమిని కాపాడుట గురించి**
**- ఏవో సుధాకర్ కి వినతి పత్రం**
**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ**



**మేకార్తి దినపత్రిక నవంబర్ 17 కరీంనగర్**

కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మున్సిపాలిటీ పరిధిలో శ్రీ సచ్చిదానంద ఆశ్రమం రామాలయానికి చెందిన సర్వేనెంబర్ 278/5 లోని ఆలయానికి సంబంధించిన ప్రభుత్వ భూమిని ప్రైవేట్ విద్యాసంస్థలకు 99 సంవత్సరాలు కు లీజుకు ఇచ్చిన సంఘటన ఇటీవల బహిర్గతమైంది ఇలాగే దేవాలయ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. ఆలయానికి సంబంధించిన భూములను కబ్జాదారులు కబ్జా చేస్తున్నారు .ప్రభుత్వం అధికారులు ప్రభుత్వ కాపాడుటకు కందకం తీశారు. కానీ అట్టి దానిని కొందరు కందకాని పూడ్చివేశారు. కావున వెంటనే కొత్తపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సచ్చిదానంద ఆశ్రమం రామాలయ భూములను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని సర్వే ద్వారా సర్వే చేపిచ్చే ఆ భూమి చుట్టూ హద్దులు ఏర్పాటు చేసి ఫెన్సింగ్ వేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతున్నాం .ఈ భూమి పక్కన గల కుంట శిఖం భూమిని కూడా హద్దులు ఏర్పాటు చేయగలరని కోరుతున్నాం .హరులైన పేదలకు ఇంద్రమ్మ ఇండ్ల స్థలాలకు మంజూరు చేయాలని కోరుతున్నాం. అలాగే కందకం పూడ్చిన వారిపై చర్యలు తీసుకోగలరని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి అజయ్, జిల్లా ఉపాధ్యక్షులు రాయి కంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు, నాయకులు కోటయ్య తదితరులు పాల్గొన్నారు

# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి





**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- మొత్తం 149 దరఖాస్తుల రాక**

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 17 సిరిసిల్ల ప్రతినిధి**

ప్రజావాణికి వచ్చే అర్జీలు సకాలంలో పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి ఇంచార్జి కలెక్టర్ సోమవారం దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 149 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ 43, హౌసింగ్ శాఖకు 35, డీఆర్డీఏకు 12, ఎస్డీసీకి 11, విద్య శాఖ, సంక్షేమ అధికారికి 7చొప్పున, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, జిల్లా వైద్యాధికారి, ఉపాధి కల్పన కార్యాలయం, జిల్లా పంచాయతీ అధికారి, నీటి పారుదల శాఖకు నాలుగు చొప్పున, జిల్లా వ్యవసాయ అధికారి కి 3, లీడ్ బ్యాంక్ మేనేజర్, సెస్ కార్యాలయానికి రెండు చొప్పున, డీసీఎస్ఓ, మైనింగ్ శాఖ, మైనార్టీ సంక్షేమ అధికారి, ఈఈ పీఆర్, ఆర్ టీ సీ సిరిసిల్ల, ఎంపీడీఓ కోనరావుపేట, ఎస్పీ కార్యాలయానికి ఒకటి చొప్పున వచ్చాయి.అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. నూతన వైద్యశాలలు, అంగన్వాడిలు, పాఠశాలల భవనాలకు మిషన్ భగీరథ నీటి, విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని, ఆధార్ కార్డ్ తీసుకునేందుకు ఇబ్బంది పడుతున్న విద్యాలయాల విద్యార్థులకు త్వరితగతిన బర్త్ సర్టిఫికెట్ జారీ చేయాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# కేతేశ్వర స్వామి వారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్

**మేకార్తి దినపత్రిక నవంబర్ 17 జగిత్యాల**

జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం అంబారీపేట గ్రామంలో శ్రీ కేతేశ్వర స్వామి కంకాలమ్మ దేవి జాతర మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు పాల్గొన్నారు..



స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు

# అంగరంగ వైభవంగా ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం

**- ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**- ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసిన విప్**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 17 కథలాపూర్**

కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో పస్తం భూమేష్ లచ్చవ్వ నూతన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని నేడు గృహ ప్రవేశం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు..



## హైదరాబాద్ లో పెరుగుతున్న విడాకుల కేసులు!

**- యువత చిన్న సమస్యలు, గొడవలకే విడాకులు తీసుకుంటోంది. ఈ కల్చర్**

మేకార్తి దినపత్రిక నవంబర్ 17 ప్రతినిధి




హైదరాబాద్లో. పెరుగుతోంది. ఫ్యామిలీ కోర్టుల్లో ప్రతినెలా సుమారు 250 విడాకుల కేసులు నమోదవడం ఆందోళన కలిగిస్తోంది. 25 – 35 ఏళ్ల మధ్య ఉన్న జంటలు చిన్న కారణాలకే డివోర్స్ తీసుకుంటున్నట్లు సమాచారం. యువ జంటలు సహనం, సర్దుబాటు, కమ్యూనికేషన్కు ప్రాధాన్యత ఇచ్చి చిన్న సమస్యలకే కోర్టు మెట్లెక్కకుండా వివాహ బంధాన్ని కాపాడుకోవాలని నిపుణులు కోరుతున్నారు

## సిపిఎం పార్టీ వినతికి స్పందించి సెంట్రల్ లైటింగ్ పట్టణ వీధిలైట్లకు రూ 80 లక్షల కేటాయించిన జిల్లా కలెక్టర్..

**-జిల్లా కలెక్టర్ కి ధన్యవాదాలు తెలియజేసిన సిపిఎం పార్టీ**

**-సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్**

సిపిఎం పార్టీ వినతికి స్పందించి సెంట్రల్ లైటింగ్ పట్టణ వీధిలైట్లకు రూ 80 లక్షల కేటాయించి 8 నెలల నుండి పెండింగ్లో ఉన్న సమస్యను 8 రోజుల్లో పరిష్కారానికి కృషిచేసిన కలెక్టర్ కి ధన్యవాదాలు కామారెడ్డి పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ నుండి అటు నరసన్నపల్లి వరకు ఇటు టేక్రియాల్ వరకు సెంట్రల్ లైటింగ్ కామారెడ్డి పట్టణ వీధిలైట్ల కొరకు 10/ 11 /2025 సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కి సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగిందని తెలిపారు.స్పందించిన కలెక్టర్ వెంటనే మున్సిపల్ కమిషనర్ను పిలిపించి సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేశారని దాంట్లో భాగంగానే సెంట్రల్ లైటింగ్ కామారెడ్డి పట్టణంలోని స్ట్రీట్ లైట్లకు సంబంధించి ఒక్క పోల్ కూడా బల్బు లేకుండా ఉండకూడదని కలెక్టర్



సూచన చేయడంతో మున్సిపల్ కమిషనర్ అలాగే మున్సిపల్ డిఈ మొత్తం కూడా సెంట్రల్ లైటింగ్ అలాగే స్ట్రీట్ లైట్లు సర్వే చేయించి ఎస్టిమేషన్ తయారు చేయించారని కామారెడ్డి పట్టణానికి మొత్తం కరెంటు వెలుతురు ఇవ్వడానికి అయ్యే ఖర్చు 80 లక్షలు గా తయారు చేశారని తెలిపారు ఇట్టి ఎస్టిమేషన్ను కలెక్టర్ వెంటనే అప్రూవల్ ఇచ్చి కామారెడ్డి పట్టణ ప్రజలతోపాటు జిల్లా కేంద్రంకు వచ్చే ప్రజలకు అట్లాగే ఉదయమే లేసి డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ నుండి హౌసింగ్ బోర్డ్ వరకు వాకింగ్ చేసే వాకర్స్కు అట్లాగే మహిళలకు పిల్లలకు అందరికీ ఉపయోగపడే నిర్ణయాన్ని వెంటనే తీసుకున్న జిల్లా కలెక్టర్ కి కామారెడ్డి పట్టణ ప్రజల తరఫున హౌసింగ్ బోర్డు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు

## కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ 66 డివిజన్లలో పబ్లిక్ లైబ్రరీలు స్థాపించాలన్న డిమాండ్

మేకార్తి దినపత్రిక నవంబర్ 17 కరీంనగర్



ప్రాజావాణిలో కలెక్టర్ కి ఇచ్చిన వినతిలో, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ (ఎం సి కె) పరిధిలోని 66 డివిజన్లలో పబ్లిక్ లైబ్రరీలు మరియు న్యూస్‌పేపర్ రీడింగ్ రూములు వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతున్నట్లు తెలియజేయబడింది.

18-11-2024న మొదటి వినతి సమర్పించినప్పటి నుండి నేటికి ఒక సంవత్సరం పూర్తయింది. అయితే, ప్రాపర్టీ ట్యాక్స్ ద్వారా ప్రజల నుండి వసూలు చేస్తున్న లైబ్రరీ సెస్సును తెలంగాణ పబ్లిక్ లైబ్రరీస్ చట్టం, 1960 ప్రకారం ప్రజలకు లైబ్రరీ సేవలు అందించేందుకు ఉపయోగించాల్సి ఉన్నా ఇప్పటివరకు కొత్త లైబ్రరీలు లేదా రీడింగ్ రూములు ఏవీ ఏర్పాటు కాలేదు

**వినతిలో ప్రధాన అంశాలు**

ప్రాపర్టీ ట్యాక్స్‌లో భాగంగా వసూలు చేసిన లైబ్రరీ సెస్సు పూర్తిగా ప్రజల లైబ్రరీల అభివృద్ధికి వినియోగించాల్సిందే.విద్యార్థులు, ఉద్యోగార్థులు, వృద్ధులు, సాధారణ ప్రజలకు ప్రతి డివిజన్‌లో లైబ్రరీలు లేనందున తీవ్ర ఇబ్బందులు.66 డివిజన్‌ల వారీగా లైబ్రరీలు ఏర్పాటు చేస్తే ప్రజలకు చదువు, అవగాహన, జ్ఞానం పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరం.

జిల్లా గ్రంథాలయ సమితితో సమన్వయం చేసి, ఖాళీ గదులు/భవనాలు కేటాయించి వెంటనే లైబ్రరీలను ప్రారంభించాలని విజ్ఞప్తి.

**ప్రజలకు విజ్ఞప్తి :**

ప్రజల నుండి వసూలు చేసిన లైబ్రరీ సెస్సు ప్రజలకే ఉపయోగపడాలి.

## స్మశాన వాటికలో కనీస సౌకర్యాలు కరువు చుట్టూ ముళ్లపదలు పేరుకే స్నానపు గదులు

**- దహన సంస్కారాలు చేయడానికి ఉపయోగించే షెడ్ వరకు పూర్తిగా ముళ్లపొదలతో మూసుకుపోయింది**

**- వెలగని వీధి దీపాలు రోడ్లపైనే పార్కింగ్**

**- దింపుడు కళ్ళం రోడ్డు మీదనే చేస్తున్న వైనం**

సిద్దిపేట మిర్రర్ న్యూస్

8వ కాలనీ వకీల్ పల్లె రోడ్డులో గల స్మశాన వాటికలో కార్మికుల మరియు కాలనీ యందు గల ప్రజలలో చివరి ఘట్టం సౌకర్యవంతంగా లేకపోవడం వల్ల చనిపోయిన వారి బంధువులు స్త్రీలకు సంబంధించిన స్నానపు గదులు పూర్తిగా చెత్త మరియు వదిలిపివేసిన బట్టలతో నిండి ఉన్నది వాటర్ ట్యాంక్ చుట్టూ పూర్తిగా చెట్లపొదలు పెరిగి ఒక్కరొక్కరుగా స్నానాలు చేసే విధంగా ఒక పైపును ఏర్పాటు చేశారు. దహన సంస్కారాలు చేయడం కోసం ఉపయోగించే షెడ్డు పూర్తిగా చెట్లు పొదల్లో దానిని ఉపయోగించకుండా మిగిలి ఉన్న స్థలాల్లోనే దహన సంస్కారాలు చేస్తున్నారు. వెలగని వీధి దీపాలు స్మశాన వాటిక స్థలంలో పార్కింగ్ చేయడానికి అవకాశం ఉన్న చెట్ల పోదలతో నిండడం వల్ల రోడ్డు మీదనే వాహనాలు నిలుపుతున్నారు.



స్మశానంలోకి తీసుకుపోయేముందు నిర్వహించే దింపుడు కళ్ళం రోడ్డు మీదనే చేస్తున్నారు. తాగునీరు సౌకర్యం లేదు. ఐదు ఆరు సంవత్సరాలుగా సింగరేణి నామమాత్రపు సౌకర్యాలు కల్పించి వదిలి వేయడం వల్ల పార్థివదేహాన్ని తీసుకువెళ్లి దహన సంస్కారాలు చేసేంతవరకు కనీస సౌకర్యాలు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.ఇప్పటికైనా సింగరేణి అధికారులు సమస్యలు గుర్తించి పరిష్కరించాలని కోరుకుంటున్నారు

## పత్తి రైతులకు కన్నీళ్లు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం



మేకార్తి దినపత్రిక నవంబర్ 17 ప్రతినిధి

కళ్ల ముందే పండించిన పత్తి ఈ చలికాలపు తేమకు పాడవుతోంటే ఆదుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలేమో మొద్దు నిద్ర నటిస్తున్నాయి.

నెల రోజుల్లో 28 లక్షల టన్నుల కొనుగోలు లక్ష్యం కాగా కేవలం 1.12 లక్షల టన్నుల పత్తి కొనుగోలు చేశారంటేనే రాష్ట్రంలో నెలకొన్న పత్తి కొనుగోళ్ళ సంక్షోభానికి అద్దం పడుతోంది. తేమశాతం, కపాస్ మొబైల్ యాప్ రిజిస్ట్రేషన్, మిల్లుల గ్రేడింగ్ అంటూ కుంటి సాకులతో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) పత్తి కొనుగోలు నిరాకరిస్తుంటే, దానికి జిన్నింగ్ మిల్లుల అవినీతి తోడై రైతన్న నడ్డి విరుస్తున్నది. మద్ధతు ధర దొరకక, మధ్య దళారులకు తెగనమ్ముకుని నష్టాల పాలవుతున్నారు రైతులు. రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ బిజెపి, ఎంపీలు వెంటనే పత్తి కొనుగోలుకు కేంద్రంపైన ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాను.

## ఆపదలో ఉన్న కుటుంబానికి ఆర్థిక సహాయం -టీబీజీకేస్ అపన్న హస్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయం

సిద్దిపేట మిర్రర్ న్యూస్



ఈ మేరకు గోదావరిఖనీ ప్రెస్ క్లబ్ లో ఎంతో కాలంగా పనిచేస్తూ అనారోగ్య కారణాల రీత్యా ఇటీవల మరణించిన దస్తగిరి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది గోదావరిఖని టీబీజీకేస్ కేంద్ర కార్యాలయంలో దస్తగిరి కుమారుడు సమీర్ కి టీబిజీకేస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి పదివేల రూపాయల ఆర్థిక సహాయం ని అందజేశారు ఎంతోకాలంగా గోదావరిఖని ప్రెస్ క్లబ్లో దస్తగిరి గారు తన సేవలు అందించారని వారు మరణించడం బాధాకరమని పేర్కొన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

## పూత దశలో కళకళలాడుతున్న కంది పంట ..

సిద్దిపేట మిర్రర్ న్యూస్



కామారెడ్డి జిల్లా దోంగ్లి మండలం లింబూర్ గ్రామ శివారులో కంది (తోగరి)

పంట ప్రస్తుతం పూత దశలో కళకళలాడుతుంది, చాలా వరకు ఖరీఫ్ సీజన్లో రైతులు సోయాబీన్, పెసరు, మినుము, పంటలతో అంతర పంటగా కంది పంట సాగు చేశారు, భారీ వర్షాలు కారణంగా మొదట్లో పంట దెబ్బతినగా ప్రస్తుతం పూత దశలో పంట బాగుందని రైతులు తెలిపారు,

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

సిద్దిపేట మిర్రర్ న్యూస్



ఝరాసంగం మండలం లో జరిగిన వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ఝరాసంఘం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్, సంగమేశ్వర ఆలయ చైర్మన్ చంద్రశేఖర్ పటేల్, వేణుగోపాల్ రెడ్డి, మారుతి పటేల్, సంగ్రామ్ పటేల్, సంగమేశ్వర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ లో షార్ట్ ఫిలిం ప్రారంభించిన సొల్లు అజయ్ వర్మ

సిద్దిపేట మిర్రర్ న్యూస్



తిమ్మాపూర్ గ్రామంలో ఆదివారం రోజున తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ నా పెద్ద కొడుకు చాలా మంచోడు షార్ట్ ఫిలిం అనే షార్ట్ ఫిలిం ను క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా అజయ్ వర్మ మాట్లాడుతూ ఒక మంచి సందేశతాత్మక సినిమాను ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో దర్శకులు అక్కెన భాస్కర్ ఈ షార్ట్ ఫిలింకు శ్రీకారం చుట్టడం సంతోషకరమన్నారు. ఈ సినిమాలో బంధాలను తల్లిదండ్రులు , కొడుకు కోడలు మధ్య అనురాగాలు ఆప్యాయతలను, బాధ్యతలను తెలియజేసే విధంగా షార్ట్ ఫిలిం ఉంటుందని చిత్ర దర్శకుడు ఈ సందర్భంగా తెలియజేశారు. తెలియజేశారు. ఈ సినిమాలో నటీనటులు అలేఖ్య , రాధా కిషన్ తెలంగాణ లక్ష్మి పెద్ద , సర్వర్ బై తిరుపతి, సమరసింహారెడ్డి నందు తదితరులు నటిస్తున్నారు

## హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సత్యనారాయణ వ్రతం పూజ నిర్వహిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గారి దంపతులు

సిద్దిపేట మిర్రర్ న్యూస్






సత్యనారాయణ వ్రతం పూజ కార్యక్రమంలో భారీగా పాల్గొన్న మహిళలు ,కార్యకర్తలు తెలంగాణ రాష్ట్రంలో మంచి వర్షాలతో పాడి పంటలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎలాంటి అవరోధాలు లేకుండా అన్నిట్లో విజయాలు చేకూరాలని సత్యనారాయణ వ్రతం పూజ నిర్వహిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు

# స్థానిక సంస్థల ఎన్నికలు డిసెంబర్లో జరుపుటకు ఈ రోజు జరిగిన కేబినెట్లో తీసుకున్న నిర్ణయాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము!

**మేకార్తీకదీపం నవంబర్ 17 ప్రతినిధి**

రాజ్యాంగ బద్దంగా,చట్టబద్ధంగా, పార్లమెంట్లో ఆమోదం పొంది, షెడ్యూల్ 9 లో చేర్చి,42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరపాలి! లేదంటే బీసీల ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడుతుంది! జూబ్లీహిల్స్ ఉపఎన్నికల విజయాన్ని ఆసర చేసుకొని,పాత రిజర్వేషన్లతో గాని,పార్టీ పర రిజర్వేషన్లతో గాని ఎన్నికలు జరిపితే బొక్కబొర్ల పడతారు! 24 'న' కోర్టులో ఎన్నికల రిజర్వేషన్ల కేసు తుది విచారణ ఉన్నందున,కేసు వాయిదాకు,కేంద్రం పై అఖిలపక్షంతో ఒత్తిడికి ప్రయత్నాలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి! ఆలస్యమైనా సరే 42 శాతం కోటా తోనే ఎన్నికలు జరపాలి!బీసీ కోటా ధక్కేదాక పోరు ఆపేది లేదు!రిజర్వేషన్లకు తూట్లు పొడిస్తే,బీసీల తిరుగు బాటు తప్పదు!!రిజర్వేషన్ల విషయంలో "ఇండియా కూటమి"పార్లమెంట్లో ప్రైవేటు బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి!ఏపార్టీలుమద్దతు ఇస్తారో,ఎవరు ఇవ్వరో తెలుస్తుంది!!కొండ దేవయ్య గౌరవ అధ్యక్షులు రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్-ఉత్తర తెలంగాణ బీసీకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరిపిస్తామని, పదే పదే పలు మార్లు చెప్పిన సీఎంతో సహా మంత్రులు,ఈ రోజు జరిగిన కేబినెట్లో డిసెంబర్లో స్థానిక ఎన్నికలు జరుపుటకు నిర్ణయం తీసుకోవడం విడ్డూరంగా ఉందని,కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లను సాధిస్తామన్న మీరే డిసెంబర్లో ఎలా ఎన్నికలు నిర్వహిస్తారని,పార్లమెంటులో ఆమోదం పొంది,రాజ్యాంగ బద్దంగా,చట్టబద్ధంగా షెడ్యూల్ 9 లో చేర్చి తమిళనాడు తరహాలో రిజర్వేషన్లను సాధించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరపాలని రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు



కొండ దేవయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ లు అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల విజయాన్ని ఆసర చేసుకొని,పాత రిజర్వేషన్లతో గాని, పార్టీ పర రిజర్వేషన్లతో గాని, ఎన్నికలు జరిగితే బొక్కబోర్ల పడతారని,పదే పదే ఇచ్చిన మాట తప్పినవారవుతారని,బీసీల ఆగ్రహానికి గురైతారని,ఎన్నికలు ఆలస్యమైనను,ఇచ్చిన హామీ మేరకు రాజ్యాంగబద్ధంగా,చట్టబద్ధంగా, శాస్త్రియంగా రిజర్వేషన్లను సాధించాక ఎన్నికలు జరపాలని కొండ దేవయ్య, పొలాస నరేందర్ లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ నెల 24 న హైకోర్టులో ఎన్నికల రిజర్వేషన్ల కేసు తుది విచారణ ఉన్నందున,కేసు వాయిదాకు ప్రయత్నాలను కొనసాగించి, అఖిలపక్షంతో,బీసీ జేఏసీ సంఘాలతో తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత తరహాలో డిల్లీలో మఖాం పెట్టి,ప్రధానిని,రాష్ట్రపతిని కలిసి ఒత్తిడి పెంచాలని,42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరపాలని,బీసీ కోటా దక్కేదాక పోరు ఆపేది లేదని,రిజర్వేషన్లకు తూట్లు పొడిస్తే ,బీసీల తిరుగుబాటు తప్పదని కొండ దేవయ్య, పొలాస నరేందర్ అన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుల విషయంలో ఇండియా కూటమి పార్లమెంట్లో ప్రైవేటు బిల్లు ప్రవేశపెట్టాలని,అట్టి బిల్లుల ఆమోదానికి ఏ పార్టీ మద్దతు ఇస్తుందో, ఏ పార్టీ మద్దతు ఇవ్వదో స్పష్టమవుతుందనీ,ఇచ్చిన మాట నిలబెట్టుకొనుటకు ,బీసీలకు న్యాయం చేకూర్చుటకు "ఇండియా కూటమి"పేరుతో బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్లో ప్రవేశ పెట్టాలని దేవయ్య,నరేందర్ లు విజ్ఞప్తి చేశారు.

# జర్నలిస్టు కుటుంబాన్ని పాత్రికేయుల పరామర్శ.

**మేకార్తి దినపత్రిక నవంబర్ 17**



డిడబ్ల్యూజేఎస్ పీఆర్వో ఎర్రోళ్ల నరసయ్యకు పలువురు జర్నలిస్ట్ నాయకులు అండగా నిలిచారు. గత కొద్ది రోజుల క్రితం కొమురవెల్లి మండలం లెనిన్ నగర్ గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నరసయ్య సతీమణి ఎర్రోళ్ల సునీత మృతి చెందిన విషయం విదితమే.?ఈ నేపథ్యంలో మృతురాలి స్వగ్రామమైన గంగాపురంలోని వారి నివాసానికి పలువురు జర్నలిస్టులు, సంఘం నాయకులు వెళ్లి ఎర్రోళ్ల నరసయ్యను పరామర్శించారు. సునీత అకాల మరణం పట్ల తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మృతురాలు సునీత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కష్ట సమయంలో మనోధైర్యాన్ని కోల్పోవద్దని, యూనియన్ పరంగా మరియు వ్యక్తిగతంగా తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని నరసయ్యకు భరోసా కల్పించారు. సునీత ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.?ఈ కార్యక్రమంలో డీజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోల్ల అన్నమ్మ, డిడబ్ల్యూజేఎస్ సిద్దిపేట జిల్లా ప్రచార కార్యదర్శి కర్రోల్ల నవజీవన్, సభ్యులు లక్ష్మి, చందు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ.

**- జాక్ చైర్మన్ గా ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నిక.**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 17 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

కొత్తగూడెం జిల్లా కేంద్రం లో సిఈఆర్ క్లబ్ లో జరిగిన లంబాడి గిరిజన సంఘాల జేఏసీ సమావేశంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.జాక్ చైర్మన్ గా ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ను లంబాడి సంఘాలు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అనంతరం జాక్ చైర్మన్ మాట్లాడుతూ జీఓ .3 స్థానంలో కొత్త జిఓ సాధన కోసం,విద్యా ఉద్యోగ రాజకీయ జిల్లా గిరిజన జనాభా ప్రతిపాదికన గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించాలని ,గోర్ బోలిని 8వ



షెడ్యూల్లో చేర్చాలనీ,జిల్లా కేంద్రంలో బంజారా భవన్ నిర్మాణం,సేవాలాల్ మందిర నిర్మాణానికి మూడు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని,గిరిజన చట్టాలైన పెసా,1/70,2006 అటవీ హక్కు చట్టం పగడ్బందీగా అమలుచేయాలని,భద్రాచలం ఆలయ కమిటీ చైర్మన్, గిరిజనులకు కేటాయించాలని ,పాల్వంచ పెద్దమ్మ తల్లి దేవాలయం చైర్మన్ స్థానిక గిరిజనులకు కేటాయించాలనీ జిల్లాలోని షెడ్యూల్ ప్రాంతాల్లో %గ్రాజ% జెడ్ పి టి సి జడ్పీ చైర్మన్ గిరిజన అభ్యర్థితో భర్తీ చేయాలనే ఉద్దేశంతో గిరిజన లంబాడి సంఘాల జాయింట్ ఆక్షన్ కమిటీ పని చేస్తుందని పిలుపునిచ్చారు. జేఏసీ చైర్మన్ గా ఎన్నుకున్నందుకు గిరిజన సంఘాల నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు న్యాయవాది ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయక్,టి టి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు డి.సురేష్ నాయక్, భారతీయ గోర్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షులు, దుర్గా ప్రసాద్, బోడ లాలు నాయక్, భట్టు జుంకీలాల్, జి వి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మూడ్ బాలాజీ నాయక్, ల. వెంకటేశ్వర్లు, లావూరి శ్రీనివాస్ భద్రంగి నాయక్, మోహన్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి రాథోడ్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు బాలాజీ నాయక్, న్యాయవాది ఎల్.రమేష్, పూర్ణ చందర్ నాయక్,బి ఎస్ ఎన్ ఎల్ అసోసియేషన్ సక్రు,టిజిటిటీఎఫ్ శంకర్ నాయక్,కిషన్.మాలు,పండిత్ పరిషత్ యూనియన్ రాంసింగ్,టీపీటీఎఫ్ హరిలాల్,గోర్ సిక్వాడీ శ్రీను,గోర్ సేన నాగేశ్వరరావు,టి తేవా హతీరామ్,సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్య శీను నాయక్ ,శీను నాయక్, సేవలాల్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు రాంబాబు నాయక్, ఎల్.వెంకటేష్,బి. నాగరాజు నాయక్, మహిళా నాయకురాలు నందిని బాయి, గోర్ సీక్ వాడి నాయకులు బొజ్జ నాయక్, శ్రీను నాయక్, వీరన్న నాయక్ , సేవ్య నాయక్, రవి భాస్కర్,మోతీలాల్ ,లచ్చు,హరి నాయక్ తదితరు నాయకులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో కోతులు బెడత పట్టివేత.

**మేకార్తి దినపత్రిక నవంబర్ 17 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



గంభీరావుపేట మండల కేంద్రంలో గత రెండు రోజుల నుండి కోతులు పట్టే కార్యక్రమం చేపట్టారు. చిగురు మామిడి కి చెందిన వ్యక్తులు వాడ వాడ తిరుగుతూ కోతులు పడుతున్నారు. గత కొంతకాలంగా జనవాసాలు తిరుగుతూ జనాలను గీరడం కోతుల దాడులు పలువురికి గాయాలు గాయపరిచినాయి. గ్రామంలో కోతుల నివారణకై గ్రామ అభివృద్ధి సమన్వయం కమిటీ ఆధ్వర్యంలో కోతులను నివారే లక్ష్యంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఒక ఇంటికి 300 చొప్పున ఇవ్వడానికి ముందుకు వచ్చి పట్టించడం జరుగుతుంది. ఇప్పటికే దాదాపుగా 200 కోతులను వేరే ప్రాంతానికి తరలించడం జరిగింది.

# వృద్దురాలి మేడలో పుస్తెల తాడు లాక్కెళ్లిన దొంగ అరెస్ట్ రిమాండ్.

**- నిందుతుని వద్ద 20,150/- రూపాయలు స్వాధీనం**
**- సీసీ కెమెరాల ఆధారంగా నిందితుని అరెస్ట్**
**- వివరాలు వెల్లడించిన పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ.**

*నిందితుని వివరాలు:*

*1.మెరుగు భాస్కర్ తండ్రి:లింగయ్య, వయస్సు: 53 సం లు. R/o శాంతి నగర్, సిరిసిల్ల*

**మేకార్తి దినపత్రిక నవంబర్ 17 సిరిసిల్ల ప్రతినిధి**

ఈ సందర్భంగా సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ మాట్లాడుతు...సిరిసిల్ల పట్టణ పరిధిలోని మెహర్



నగర్ కి చెందిన గాదె రాణి అనే వృద్ధురాలు ఇంటిలో ఒక్కతే తలుపులు దగ్గర పెట్టుకొని పడుకొని ఉండగా సిరిసిల్ల పట్టణం శాంతి నగర్ కి చెందిన మెరుగు భాస్కర్ అనే వ్యక్తి తేదీ15-11-2025 రోజున మధ్యాహన సమయంలో తలుపులు తీసుకిని లోనికి వచ్చి గాదె రాణి మెడలోని బంగారు పుస్తెల దొంగలించె ప్రయత్నంలో రాణి పుస్తేల తాడుని గట్టిగా పట్టుకొనగా దొంగ చేతికి పూస్తే, రెండు గుండ్లు రాగా వాటిని పట్టుకొని దొంగ పారిపోగా,రాణి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో బాగంగా రెండు బృందాలు ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ఆధారంగా భాస్కర్ ని తన ఇంటి వద్ద అరెస్ట్ చేసి విచారించగా భాస్కర్ నేరం ఒప్పుకొనగా దొంగిలించిన సొత్తు అమ్ముకొని వచ్చిన డబ్బులు జల్సాలకు వాడుకోగా మిగిలిన డబ్బులు సీజ్ చేసి ఈరోజు రిమాండ్ కి.తరలించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.విధిగా ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తద్వారా నేరాలను నియంత్రించవచ్చని,సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు,వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని ఇన్స్పెక్టర్ తెలిపారు

# పోలీస్ కమిషనర్ తో ఫోన్-ఇన్ కార్యక్రమం.

**మేకార్తి దినపత్రిక నవంబర్ 17 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు, సమస్యలు స్వీకరించి వాటిని పరిష్కరించే లక్ష్యంతో "పోలీస్ కమీషనర్ తో ఫోన్-ఇన్" కార్యక్రమం వారంలో ఒకరోజు నిర్వహించడం జరుగుతుంది.ప్రజలు తమ పరిసరాలలో గమనించిన నేర కార్యకలాపాలు, మరియు ప్రజా సమస్యలు వంటి ముఖ్యమైన అంశాల గురించి నేరుగా కమిషనర్ తో మాట్లాడవచ్చు.ఈ కార్యక్రమం ప్రతి శనివారం ఉదయం 11.00 నుండి 12.00 గంటల వరకు చరవాణి నెంబర్ 8712667100, 8712667306, 8712667371 కు ఫోన్ చేసి వివరించవచ్చు.

ప్రజలు, పోలీసుల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేయడానికి ఈ వేదిక ఉపయోగపడుతుంది. పౌరులు నిర్భయంగా తమ సమస్యలను పోలీస్ దృష్టికి తీసుకురావాలని కోరడమైనది. అందిన ప్రతి ఫిర్యాదును గోప్యంగా ఉంచి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడుతుంది.

ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నేర రహిత సమాజం కోసం పౌరులందరూ సహకరించాలని కోరడమైనది.

# మంత్రాలను మూఢనమ్మకాలను ప్రజలు నమ్మవద్దు

**- కనువిప్పు కళాబృందంలో చేర్యాల ఎస్ఐ నవీన్.**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 17 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**


సిద్దిపేట జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్ ఎమ్,విజయ్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ తెలంగాణ సాంస్కృతిక సారధి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధి కడవేర్గు గ్రామంలో కనువిప్పు కళాబృందం ద్వారా ప్రజలను చైతన్య పరచగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చేర్యాల మండల ఎస్ఐ నవీన్ హాజరై మాట్లాడుతూ,మంత్రాలు తంత్రాలు అంటూ మూఢనమ్మకాలు నమ్మవద్దని,మూఢనమ్మకాలు నమ్మి ఒకరిపై ఒకరు దాడులు చేసుకొని శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని ప్రజలకు సూచించారు, ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కు రావాలని ఇరు వర్గాలను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు,గ్రామాలలో గల్లీలల్లో సీసీ కెమెరాల ఏర్పాటు గురించి ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు సీసీ కెమెరాలు 24 గంటలపాటు ప్రజలకు సెక్యూరిటీని ఇస్తాయని తెలిపారు,మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని బ్యాంకు అధికారులు అని ఫోన్ చేస్తే నమ్మవద్దు అని అకౌంట్ డీటెయిల్స్ పర్సనల్ గుర్తుతెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దు అని ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు యువత బెట్టింగ్ లకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఆన్లైన్ గేమ్స్ ఆడి మీరు మీ కుటుంబాలను రోడ్డున పడవేయవద్దని కోరారు చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్య చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దు అని మరియు రోడ్డు



ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రతి ఒక్కరు హెల్మెట్ వాడాలని సూచించారు, యువత గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడొద్దని విలువైన జీవితాలు ఆగం చేసుకోవద్దని కోరారు,తల్లిదండ్రులు వారి పిల్లలకు బాధ్యత నేర్పించాలని ప్రజలను కోరారు,ఈ కార్యక్రమంలో సిద్దిపేట పోలీస్ కనువిప్పు బృందం,బాలు,రాజు, తిరుమల,సాంస్కృతిక సారధి టీం లీడర్,పిల్లిట్ల శ్యామ్ సుందర్,సారధి కవి గాయకులు పిన్నింటి రత్నం,సనువాల కనకయ్య,గెంటె హరిప్రసాద్,పన్నీరు శ్రీనివాస్,తండ బిక్షపతి,ఎల్ల సిద్దులు, తదితరులు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.

# ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో పీజీ స్పాట్ అడ్మిషన్లు

**మేకార్తి దినపత్రిక నవంబర్ 17 గంభీరావుపేట మండల రిపోర్టర్ బోయ లక్ష్మణ్**



గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల లో ఎం .కం మరియు ఎం. ఎస్ సి కంప్యూటర్ సైన్స్ లో స్పాట్ అడ్మిషన్స్ కలవు. ఆసక్తి గల విద్యార్థిని విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో సంప్రదించగలరని ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలియజేశారు.

గమనిక: -స్పాట్ అడ్మిషన్స్ ద్వారా అడ్మిషన్స్ పొందే విద్యార్థిని విద్యార్థులకు ఫీ రియంబర్స్ మెంట్ వర్తించదు. ఈ అడ్మిషన్లకు చివరి తేదీ: 18-11-2025. పూర్తి వివరాలకు గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో సంప్రదించగలరు.

# ముందే పంచాయతీ.. ఆ తర్వాతే పరిషత్ ఎన్నికలు.

**సిద్దిపేట మిర్రర్ న్యూస్**



పరిషత్ ఎన్నికల కంటే ముందుగా పంచాయతీ ఎన్నికలను నిర్వహిం %ష్ట్రఎ%చాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల 2 విడతలుగా ముందు %వీూజ,్గాూజ% ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే కోర్టులో కేసు విచారణ ఉండటం, అటు 15 ఫైనాన్స్ నిధులు ఆగిపోవడంతో ముందు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. దీనిపై రేపు క్యాబినెట్ భేటీలో నిర్ణయం తీసుకునే ఛాన్సుంది.

# మచ్చాపూర్ గ్రామంలో బెంచీల ఏర్పాటు

– సాంబయ్య స్మారకార్థంగా సేవా కార్యక్రమం



**సిద్దిపేట మిర్రర్ న్యూస్**

గీసుకొండ మండలంలో మచ్చాపూర్ గ్రామంలో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని గ్రామ మాజీ వార్డు సభ్యురాలు వేల్పుల మమత%–%సురేష్ దంపతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. వీరు స్వయంగా రూ.25 వేల వ్యయంతో గ్రామంలో కొత్త బెంచీలను ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాత వేల్పుల సురేష్ మాట్లాడుతూ తన తండ్రి వేల్పుల సాంబయ్య స్మారకార్థంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఖాళీ సమయాల్లో వృద్ధులు, గ్రామస్థులు కూర్చుని మాట్లాడుకునేందుకు, పరస్పర సహకారానికి వేదికగా ఈ బెంచీలు ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్.సి కాలనీలో ఏర్పాటు చేసిన ఈ బెంచీల ప్రారంభ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు కర్ణకోటి రాంమూర్తి, గ్రామస్థులు నమిండ్ల పరంజ్యోతి, రవి, చక్రపాణి, సంపత్, నర్సయ్య, కృష్ణ, రాజయ్య, సురేందర్, కుమారస్వామి, సురేష్, పైడి, కుమార్, అజయ్, సునీల్, బంటి, నరసింహస్వామి, నరసింగం, రాజు తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు.

# భీమేశ్వర స్వామిని దర్శించిన మణిపూర్ సబ్‌కలెక్టర్ విద్యామారి శ్రీధర్

మేకార్తి దినపత్రిక నవంబర్ 17 వేములవాడ



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని మణిపూర్ సబ్‌కలెక్టర్ విద్యామారి శ్రీధర్ ఈ రోజు దర్శించారులి

ఆలయానికి విచ్చేసిన సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్. రమాదేవి ఆయనకు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికింది. ఈవో రమాదేవి ఆలయ ప్రాశస్త్యం, చరిత్ర, నిత్య కైంకర్యాల విశేషాలను వివరించింది. విద్యామారి శ్రీధర్ తన కుటుంబ సమేతంగా భీమేశ్వర స్వామికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించాడు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించాడు. కార్యక్రమంలో ఏఈఓ గోవిందుల అశోక్ కుమార్, పర్యవేక్షకులు రాజేందర్, శ్రీకాంతాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ సింహచారి తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మేకార్తి దినపత్రిక నవంబర్ 17 ప్రతినిధి



గంగాధర మండలంలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం కోసం వెళుతున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కురిక్యాల గ్రామానికి చెందిన భీమనాతిని సత్యవ్వ అనే మహిళ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా ప్రమాదాన్ని గమనించి తన వాహనాన్ని ఆపారు. గాయపడిన మహిళను దగ్గరుండి స్థానిక పోలీస్ వాహనంలో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.కరీంనగర్ లోని ఆసుపత్రి వైద్యులతో ఫోనులో మాట్లాడి గాయపడిన మహిళకు మెరుగైన వైద్యం అందజేయాలని ఆదేశించారు. ప్రమాదంలో గాయపడిన మహిళను స్వయంగా ఆసుపత్రికి తరలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను మండల ప్రజలు అభినందించారు.

# నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధత తో పని చేయాలని సూచన





– 374 మంది అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాల అందజేత

– సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్,ఐఆర్ఎస్

**సిద్దిపేట మిర్రర్ న్యూస్**

కొత్తగూడెం క్లబ్ నందు జరిగిన మెగా జాబ్ మేళ కార్యక్రమం లో సింగరేణి సంస్థలో పనిచేస్తూ మెడికల్ ఇన్వ్యాలిడేట్ అయిన సింగరేణి మాజీ ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియమకాలలో భాగముగా 374 మంది అభ్యర్థులకు కారుణ్యనియామక పత్రాలను అందజేశారు.కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివ రావు సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ లు ముఖ్యఅతిథిలుగా హాజరై అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భముగా సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ప్రభుత్వం ఆదేశాల మేరకు సింగరేణిలో 2,165 ప్రత్యక్ష ఉద్యోగాలు భర్తీ చేసి రాష్ట్ర ముఖ్య మంత్రి ,ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయడం జరిగింది అని అదే విధంగా, మరొక 374 మంది అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలు అందజేస్తున్నాం అని, సంస్థలో చేరే సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందటం చాలా అదృష్టం అని, నీతి నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధత తో ఎల్లప్పుడు రక్షణ సూత్రాలు పాటిస్తూ, విధులకు గైర్హాజరు కాకుండా పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ అభివృద్ధి కి పాటుపడాలని సూచించారు.సింగరేణి ఉద్యోగుల కోసం 1.25 కోట్ల ఉచిత ప్రమాద బీమా పథకం అమలు చేసి, ఇప్ప టికే 34 మందికి దాదాపు 30 కోట్ల బీమా సొమ్ము చెల్లించి వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించటం జరినది అని, కారుణ్య నియామకాల్లో వారసుల గరిష్ట వయోపరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచి, దాదాపు 200 మంది కుటుంబాలకు లబ్ది చేకూరినది అని తెలిపారు.కొత్తగూడెం శాసన సభ్యులు కునంనేని సాంబ శివ రావు మాట్లాడుతూ136 సంవత్సరాల సుధీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ లో ఉద్యోగం రావటం చాలా సంతోషం అని, అలాంటి క్రమం తప్పకుండా పనిచేస్తూ సంస్థ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రముంలో కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబ శివ రావు సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, డైరెక్టర్ (ఆపరేషన్) ఎల్ వి సూర్యనారాయణ, డైరెక్టర్( ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కే వెంకటేశ్వర్లు, డైరక్టర్ (పా) గౌతమ్ పోట్రు, ఐఏఎస్, కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ , భద్రాద్రి జిల్లా ఎస్పి రోహిత్ రాజ్,గుర్తింపు సంఘం ఏఐటియూసి ప్రెసిడెంట్ వాసిరెడ్డి సీతారామయ్య , ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియూసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎస్.శాలేమ్ రాజు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) (ఈఈ సెల్) ఆర్సి ఏజేఎం మురళీధర్, ఇతర అధికారులు రాజకీయ, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ కె టీ గ్రూప్స్ వారి కార్తీక మాస వన సమారాధన

– లక్కీ డ్రా నిర్వహించిన ఎస్ కె టి గ్రూప్స్

– బహుమతులు అందజేసిన మంత్రి పొంగులేటి ఎమ్మెల్యే కూనంనేని





**సిద్దిపేట మిర్రర్ న్యూస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం భద్రాచలం మణుగూరులలో జరుగుతున్న కార్తీక మాస వనసమారాధన కార్యక్రమం లో భాగంగా ఎస్ కె టీ గ్రూప్స్ వారి ఎస్ కె టీ కనస్ట్రక్షన్స్ , ఎస్ కె టీ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి ఆధ్వర్యంలో కార్తీక మాస వన సమారాధన కి హాజరైన మహిళలకు లక్కీ డ్రా నిర్వహించారు. లక్కీ డ్రా లో విజేతలైన మహిళలకు మొదటి బహుమతిగా 30 గ్రాముల వెండి, రెండవ బహుమతిగా 20 గ్రాముల వెండి, మూడోవ బహుమతిగా 10 గ్రాముల వెండి బహుకరించారు. ఈ కార్యక్రమం లో హాజరైన మహిళలందరికీ బ్యాగులు అందజేశారు. కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం లో జరుగుతున్న ఆర్య వైశ్య, కమ్మ, మున్నూరుకాపు కార్తీక మాస వన సమారాధన కార్యక్రమాల్లో ఎస్ కె టి గ్రూప్స్ వారు ఈ లక్కీ డ్రా కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలందిరిని ఉతేజపరిచారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివ రావు విచ్చేసి లక్కీ డ్రా లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పట్టణ ఆర్య వైశ్య ప్రముఖులు ఎస్ కె టీ గ్రూప్స్ అధినేత దోసపాటి వెంకటేశ్వర రావు, దోసపాటి రాము, దోసపాటి క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

# నాయక పోడు సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధనకు విశేష స్పందన

**సిద్దిపేట మిర్రర్ న్యూస్**

దమ్మపేట మండలం.గోపాలపురం గ్రామంలో ఆదివాసి నాయకపోడు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కార్తీక వన సమారాధన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. గోపాలపురం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలోని పామాయిల్ తోటలో జరిగిన ఈ వేడుకకు సుమారు 4 వేల మంది ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళల పోటీలు,ఆటపాటలు భక్తులను ఆకట్టుకున్నాయి. పెద్దమ్మ తల్లి డబ్బు తాళాలతో అందించిన అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నియోజకవర్గంలోని ఐదు మండలాల ప్రజలు తండోపతండాలుగా విచ్చేసి పాల్గొన్నారు.గ్రామ పెద్దలు, మహిళలు,చిన్నారులతో గోపాలపురం ఉత్సవంలో మునిగిపోయింది.ఈ కార్యక్రమంలో రావుల రామకృష్ణ, కోల లక్ష్మీనారాయణ, పాశం ప్రసాద్, సోమినేని శివశంకర ప్రసాద్, గడ్డం



వెంకటేశ్వరరావు, బుద్ధ రాజు, కార్యక్రమంలో రావుల శ్రీను, కొయ్యల అచ్యుతరావు, ఆళ్ల జంగం, కాసిని శ్రీనివాసరావు,నియోజకవర్గ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్మ సేవా సమితి వనభోజన మహెూత్సవంలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ.మంత్రి తుమ్మల

**సిద్దిపేట మిర్రర్ న్యూస్**



కొత్తగూడెం సెంట్రల్ పార్క్ లో ఆదివారం జరిగిన కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి కమ్మ సేవా సమితి వనభోజన మహెూత్సవంలో రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలో ముందుగా కొత్తగూడెం నియోజకవర్గంలో స్వర్గస్తులైన ప్రముఖ కమ్మ సేవా సమితి సభ్యులకు మంత్రి తుమ్మల శ్రద్ధాంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,సంఘ సేవా సమితి సభ్యులను అభినందించి సత్కరించారు ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ ఆర్టిస్ట్ వందేమాతరం శ్రీనివాస్,కొప్పుల చంద్రశేఖర్,బిక్కసానిాగేశ్వరరావు,కోటేశ్వరరావు తోపాటు కమ్మ సేవా సమితి సభ్యులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరైనారు.

# పేదవాడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమైంది. జారే



**సిద్దిపేట మిర్రర్ న్యూస్**

ములకలపల్లి మండలం, శ్రీతారాంపురం గ్రామంలో దుబ్బ బుల్లెమ్మ,ఇందిరమ్మ ఇల్లును ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, చేతుల మీదుగా గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఇళ్లను ఎమ్మెల్యే, ప్రారంభోత్సవం చేసి లబ్ధిదారులకు అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్,మాజీ సర్పంచ్ రవ,సురభి రాజేష్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకం





- ఏసీపీలు రమేష్ కుమార్, వెంకటేష్
- టిఎస్ జెయు ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం..



**మేకార్తి దినపత్రిక నవంబర్ 17 ప్రతినిధి**

సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్, హైదరాబాద్ సిసిఎస్ ఏసిపి సిహెచ్. వెంకటేష్ లు అన్నారు. ఆదివారం జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) ఆధ్వర్యంలో నగరంలోని టీఎస్ జెయు రాష్ట్ర కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్, సిసిఎస్ ఏసీపీ వెంకటేష్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ.. జర్నలిస్టులు నైతిక విలువలు పాటించాలని సూచించారు. సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర అనితర సాధ్యమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తెచ్చి సమాజానికి సరైన దిశ చూపడం జర్నలిస్టు ధర్మమని అన్నారు. ఇందుకు నైతిక విలువలు, జర్నలిస్టిక్ ఎథిక్స్ ( నైతిక సూత్రాలను)పాటించాలని సూచించారు. నిజ నిజాలను పరిశీలించి, ధృవీకరించి వార్తలను ప్రచారం చేయడం ద్వారా మీడియా విశ్వాసాన్ని నిలబెడుతుందని ఆయన సూచించారు. నేటి వేగవంతమైన సమాచార యుగంలో ఫేక్ న్యూస్ ఒక పెద్ద సవాలుగా మారిందని, దీనిని ఎదుర్కొనేది కూడా జర్నలిస్టులే కావాలని అన్నారు. వార్తల వేగం కన్నా వాటి నిజస్వరూపం ముఖ్యమన్నారు. ఒక జర్నలిస్టులో ఉన్న శక్తి సమాజాన్ని ప్రభావితం చేస్తుందన్నారు. అందుకే సామాజిక బాధ్యతతో, వృత్తి పరమైన ప్రామాణికతతో పని చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం సిసిఎస్ ఏసీపీ వెంకటేష్ మాట్లాడుతూ పోలీస్%-%మీడియా మధ్య సమన్వయం చాలా కీలకమని పేర్కొన్నారు. కేసుల పరిశోధన, సామాజిక శాంతి భద్రతల పరిరక్షణలో జర్నలిస్టులు అందించే సమాచార సహకారం అమూల్యమని అన్నారు. పోలీసులు, మీడియా రెండూ ప్రజల కోసం పని చేసే వ్యవస్థలన్నారు. ప్రజలకు నిజమైన సమాచారాన్ని అందించాలని సూచించారు. టిఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగొని మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సవాళ్లు, రక్షణ చట్టాల అవసరం, వేతన%-%సౌకర్యాల సమస్యలను ప్రస్తావించారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ ఉదయ భాస్కర్ ను ఘనంగా సన్మానించారు. టిఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగొని అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి వాసు, నేషనల్ జర్నలిస్టు యూనియన్ ఆఫ్ (ఇండియా) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జెయు రాష్ట్ర నాయకులు ముత్యం ముఖేష్ గౌడ్, ఆంజనేయులు, ఎండి రియాజ్, మెరుగు విష్ణు మోహన్, చంద్రమౌళి, మహేందర్, కొప్పుల వెంకటేష్, గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లలో మాలలకు అన్యాయం

- మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి



**మేకార్తి దినపత్రిక నవంబర్ 17 ప్రతినిధి**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేసిన తర్వాత జరిగిన అన్యాయం మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి మాట్లాడుతూ ఆరు నెలలుగా అన్ని నోటిఫికేషన్లో సొంత కులం మాలలకు జరుగుతున్న అన్యాయం పై నోరు విప్పని, మాలల తరఫున ప్రతినిధులు: స్పీకర్, డిప్యూటీ సీఎం,మంత్రి, ఇద్దరు ఎంపీలు, 9మంది ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీ, చాలామంది కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాల నాయకులారా...మీరు మాలలకు జరుగుతున్న అన్యాయం రోస్టర్ విధానాన్ని సవరించి రిజర్వేషన్లు రెండు శాతం పెంచాలని మీరు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం మీద ఒత్తిడి చెయ్యాలని డిమాండ్ చేస్తూ వర్గీకరణ జరిగేటప్పుడు నోరు విప్పకపోవడం వల్ల మన జాతికి తీవ్ర అన్యాయం జరిగింది. మాల విద్యార్థి, ఉపాధి రంగాల్లో, నిరుద్యోగులకు ఉద్యోగ రంగంలో,ఉద్యోగస్తులకు ప్రమోషన్లు అన్యాయం,జరుగుతుంది. నిన్న వచ్చిన తెలంగాణ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ నోటిఫికేషన్ లో గ్రూప్ త్రీ లో ఉన్న మాల,25 కులాలకు జీరో(0 )పోస్ట్ లు మాలలకు గుండు సున్న, ఆరు నెలలుగా అన్ని నోటిఫికేషన్లు అన్యాయం జరుగుతున్న తెలంగాణ మాల మేధావులు, అన్ని పార్టీలలో ఉన్న అనుబంధం ఉన్న మాల సంఘాలు, ఉద్యోగ సంఘాలు, టీం ఉద్యోగస్తులు, కొత్తగా పెట్టిన రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘాలు.మీ భవిష్యత్తు తరాల కోసం , ఆలోచించడం లేదు, అన్యాయంపై కనీసం చర్చ కూడా చేయలేదు, ఇప్పుడైనా చర్చించండి, ఆలోచించండి, కులం తరపున మాట్లాడండి, మీరు వెళ్లే రాజకీయ నాయకులతో విషయాన్ని అర్థం చేయించండి, దీనిపైన ఉద్యమించే వారికి గైడ్ చేయండి, మనకు జరిగిన, జరుగుతున్న అన్యాయంపై ఉద్యమించే సమయం ఆసన్నమైంది, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పినట్లు: "హక్కులకై బిక్ష మెత్తకండి పోరాడి సాధించు కుందామని చెప్పారు.. మీరు మాలల ప్రజల తరఫున ఉద్యమిస్తారో... మీ వ్యక్తిగత ప్రమోషన్ల కోసం, ట్రాన్స్ఫర్ ల కోసం,కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉంటారో...మీ భవిష్యత్ తరాల కోసం.. తేల్చుకోవాల్సిందిగా కోరుతున్నాం.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ విషయంలో నాటకాలు ఆడుతున్న ఈ దేశంలో ఎక్కడా లేని వర్గీకరణ తెలంగాణలోనే ఎందుకు ఇంప్లిమెంట్ చేశారు అని ప్రభుత్వాలను సూటిగా ప్రశ్నిస్తున్నాం..

# కాప్రాలో వీరశైవ సమాజం వనభోజన సమారాధన

**మేకార్తి దినపత్రిక నవంబర్ 17 ప్రతినిధి**

కార్తీకమాసాన్ని పురస్కరించుకుని కాప్రా వీరశైవ సమాజం ఆధ్వర్యంలో డీఏఈ కాలనీ సంజీవిని ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం వనభోజన సమారాధన నిర్వహించారు. సమాజ గౌరవ అధ్యక్షుడు యావపురం విశ్వనాథం, అధ్యక్షుడు ప్యాట జ్ఞానేశ్వర్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉదయం శివాభిషేకం, బాల త్రిపురసుందరీ, వినాయకుడికి అర్చన, హనుమాన్ చాలీసా పఠనం వంటి పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం పలువురు పెద్దలు కార్తీకమాస విశిష్టత, వనభోజనాల ఆధ్యాత్మిక విషయాలపై ప్రసంగించారు. ఈసీఐఎల్ ప్రాంతంలో మహాత్మా బసవేశ్వరుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి సమాజం చర్యలు ప్రారంభించనున్నట్లు అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ తెలిపారు. బసవేశ్వరుడు బోధించిన సమానత్వ, అహింసా ధర్మ సందేశాలను సమాజం ముందుకు తీసుకెళ్లడం తమ ధ్యేయమని పేర్కొన్నారు. కార్తీకమాస వనభోజనాలు కుటుంబ - సమాజ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని పెద్దలు వెల్లడించారు. కార్తీక స్నానం, దీపారాధన, శివార్చన వంటి పూజలు ఆధ్యాత్మిక శాంతిని ప్రసాదిస్తాయని చెప్పారు. భజనలు, శివకేశవులనామసంకీర్తనలు, సత్సంగం కార్యక్రమాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చాయి. తరువాత జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో బాలబాలికల భక్తిగీతాలు, మ్యాజిక్ షో



ఆకట్టుకున్నాయి. అనంతరం అతిథులైన మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, బీజేపీ నాయకుడు రజినీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాములు యాదవ్, సీనియర్ జర్నలిస్టు చంద్ర మోహన్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు శనిగరం అశోక్, విజయ హై స్కూల్ ప్రిన్సిపాల్ కొప్పునూరు రాజేష్, రిటైర్డ్ ఎంఈఓ శశిధర్, శిల్పి బసవరాజులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంగా ఈశ్వరయ్య, కత్తి శివానంద, బసప్ప, యావపురం రవి, భద్రప్ప, ఇమ్మడి వీరేశం, కే.రాజు, సిద్దేశ్వర, ఎం.శివరాం శెట్టి, శంభు లింగం, శంకరయ్య, స్వామి, అమ్రేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# కౌమార బాలికలకు ఆరోగ్యపరమైన అంశాలపై అవగాహన

- గుడ్ షెఫర్డ్ సంస్థ ఆధ్వర్యంలో



**మేకార్తి దినపత్రిక నవంబర్ 17 ప్రతినిధి**

మండల కేంద్రంలోని గుడ్ షెఫర్డ్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రోజున సుమారు 80 మంది బాలికలు, కౌమార బాలికలకు ఆరోగ్యపరమైన అంశాలపై మరియు పౌష్టిక ఆహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో వైద్య సిబ్బంది రమాదేవి పాల్గొని వారికి పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యత ఆరోగ్య సంరక్షణ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా రుతుక్రమ సమయంలో పాటించవలసిన పరిశుభ్రతపై కిశోర బాలికలకు వివరించారు. యుక్త వయసులో శారీరకంగా మానసికంగా ఎదుగుదలకు సంబంధించి సంతులిత ఆహారాన్ని తీసుకోవాలని వివరించారు. ఈ యొక్క కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ సిస్టర్స్ ఉదయ, దీప్తి, రాజ్యం బెనూషియా సంస్థ సిబ్బంది సుజాత, సాగర్, నాగరాజు సందీప్, బాలరాజు పాల్గొన్నారు.

# పి ఆర్సి రిపోర్టు ని తెప్పించుకొని వెంటనే ఫిట్మెంట్ ప్రకటించాలి :

- టిఎస్ యూ టి ఎఫ్ జిల్లా కార్యదర్శి చేర్యాల రామచంద్రం.

**మేకార్తి దినపత్రిక నవంబర్ 17 ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం పి ఆర్సి రిపోర్టు వెంటనే తెప్పించుకొని ఫిట్మెంట్ ప్రకటించాలని, పెండింగ్లో ఉన్న డిఏ లు వెంటనే ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చేర్యాల రామచంద్రం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్య హక్కు చట్టాన్ని 23 ను సవరించి ఉపాధ్యాయులకు భారంగా మారిన టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, అలాగే ఐటీ స్లాబ్ ని సవరించాలని ,కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 8 వ పి ఆర్సి కమిటీ యొక్క నిబంధనలు మార్చాలని వారి డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన మెనూ ను గురుకులాల వలె మార్చి అందించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం తరగతి కి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని,ప్రతి ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్, వ్యాయామ ఉపాధ్యాయులను నియమించాలని,రిటైర్ అయిన ఉపాధ్యాయుల ఉద్యోగులకి రావాల్సిన బెనిఫిట్స్ ని అలాగే ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న బిల్స్ వెంటనే క్లియర్ చేయాలని కోరారు.

# తుమ్మల అభిమానులు ఆర్థికసాయం అందజేత

- బాధితులకు పది వేల నగదు అందజేత

**మేకార్తి దినపత్రిక నవంబర్ 17 ప్రతినిధి**

మండల పరిధిలోని రామాంజనేయపురం గ్రామానికి చెందిన దేవళ్ల దేవీ, వెంకటేశ్ దంపతుల పూరిల్లు సుమారు రెండేళ్ల క్రితం క్రితం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా కాలిపోయింది.



శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ ములకలపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు పువ్వాల మంగపతి ఆధ్వర్యంలో పదివేల రూపాయల నగదు అందజేశారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అశ్వారావుపేట నియోజకవర్గ అధ్యక్షుడు గుంపుల రవితేజ, ఈర్ల కిరణ్ కుమార్, జర్పుల బాలాజీ, వేముల దుర్గారావు,ఈర్ల సంజీవ్, దేవుళ్ళ వేణు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ చిత్రపటానికి పూలాభిషేకం

**మేకార్తి దినపత్రిక నవంబర్ 17 ప్రతినిధి**

మండల కమ్మ కార్తీక మాస వన సమారాధన మండలంలోని నరసాపురం గ్రామం వద్ద గల కోటమ్మ గుడి దగ్గర జరిగిన కార్యక్రమంలో నందమూరి తారక



రామారావు చిత్రపటానికి పూలాభిషేకం చేయడం జరిగింది అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తేల్ల చెన్నయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి మండల కమ్మ ప్రముఖులు మరియు అతిథులుగా విచ్చేసిన పాల్వంచ మండల కమ్మ ప్రముఖులు పాల్గొన్నారు.

# బి ఎస్ పి మాజి జిల్లా అధ్యక్షులు ఓం ప్రకాష్ నూతన గృహప్రవేశంలో పాల్గొన్న దళిత సంఘ నాయకులు

**మేకార్తి దినపత్రిక నవంబర్ 17 ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా మాజీ బీఎస్పీ అధ్యక్షుడు ఓం ప్రకాష్ జగదేవపూర్ మండలం పీర్లపల్లి గ్రామంలో నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దళిత రత్నా అవార్డు గ్రహీత పొన్నాల కుమార్, తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర యువజన నాయకుడు నీరుడి స్వామి,తాజా మాజీ ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షుడు బండారు దేవేందర్, టిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు బీరం శివకుమార్, బి ఆర్ ఎస్ నాయకుడు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి కళ సాకారమైన వేళ

- సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమైంది - జారే

**మేకార్తి దినపత్రిక నవంబర్ 17 ప్రతినిధి**



మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో ఆదివారం రోజున దుబ్బ బుల్లెమ్మ ఇందిరమ్మ ఇల్లును స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఇళ్లను ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేసి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్,మాజీ సర్పంచ్ రవి, సురభి రాజేష్, మడకం శ్రీను, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంచనాలను నిజం చేసింది

'కాంత' చిత్రానికి అద్భుతమైన స్పందన లభిస్తున్నదని, చాలా గ్యాప్ తర్వాత స్క్రీన్ మీద కనిపించడంతో అభిమానులు హ్యాపీగా ఫీలవుతున్నారని అన్నారు హీరో రానా. ఆయన దుల్కర్ సల్మాన్‌తో కలిసి నటించిన పీరియాడిక్ ఎంటర్‌టైనర్ 'కాంత' ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో రానా మాట్లాడారు. ఈ సినిమాలో దుల్కర్ సల్మాన్ కెరీర్ బెస్ట్ పర్‌ఫార్మెన్స్ కనబరిచారని, విజువల్స్, మ్యూజిక్‌లాంటి అంశాలు ఉన్నత ప్రమాణాలతో ఉన్నాయనే ప్రశంసలొస్తున్నాయని చెప్పారు. 'ఇండిపెండెంట్ ఆర్ట్ సినిమాలంటే నాకూ, దుల్కర్‌కు బాగా ఇష్టం. అందుకే ఈ సినిమాను సంయుక్తంగా నిర్మించాం. మా టీమ్ అందరి అంచనాలను నిజం చేసిన చిత్రమిది. ఇది ఏ నటుడి బయోపిక్ కాదు. 50 దశకం నాటి కథ కాబట్టి అప్పటి సినిమాల రిఫరెన్స్‌లను చూపించాం' అన్నారు. తనకు చిన్నప్పటి నుంచి పాత సినిమాలంటే ఇష్టమని, ఈ సినిమా కోసం సావిత్రి, శ్రీదేవి నటించిన చిత్రాల్ని చూశానని కథానాయిక భాగ్యశ్రీ బోర్సే చెప్పింది.

# త్రిశూలంతో రాముడిగా మహేశ్



"మహాభారతం, రామాయణం అంటే నాకు చిన్నప్పటి నుంచే ఎంతో ఇష్టం. ఈ సినిమా మొదలుపెట్టినప్పుడు రామాయణంలోని ఘట్టం తీస్తానని అసలు అనుకోలేదు. కానీ ఒక్కో సీన్ తీస్తున్న కొద్దీ నేలపై లేనట్టు, గాలిలో ఉన్నట్టు అనిపించింది" అని దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి అన్నారు. హైదరాబాదులో ఆర్‌ఎఫ్‌సీ లో జరిగిన భారీ ఈవెంట్‌లో ఆయన దర్శకత్వంలో, మహేశ్‌బాబు కథానాయకుడిగా రూపొందుతున్న పాన్‌వరల్డ్ మూవీకి "వారణాసి" పేరును అధికారికంగా ప్రకటించారు. గ్లింప్స్‌ను కూడా విడుదల చేశారు. అందులో మహేశ్ నంది మీద త్రిశూలాన్ని పట్టుకుని ఉగ్రరూపంలో కనిపించడం అభిమానుల్లో భారీ ఉత్సాహాన్ని రేకెత్తించింది.

**రాముడి వేషంలో మహేశ్ -రాజమౌళికి గూజ్‌బంప్స్**

మొదటిసారి మహేశ్‌ను రాముడి లుక్‌లో ఫోటోషూట్ చేయించగా గూజ్‌బంప్స్ వచ్చాయని రాజమౌళి చెప్పారు. "మహేశ్ కృష్ణుడి వేషంలో బాగా ఉంటాడనుకున్నాం. కానీ రాముడిగా అతను అసాధారణంగా కనిపించాడు" అన్నారు. కె.ఎల్. నారాయణ నిర్మిస్తున్న ఈ చిత్రం ఫుల్ స్క్రీన్ IMAX ఫార్మాట్‌లో భారతదేశంలో తొలిసారి రూపొందుతోంది. "ఈ సినిమాలో ప్రతిదీ కొత్తగా ఉంటుంది. రాముడి సీక్వెన్స్ మాకు ఇద్దరికీ (నేను, మహేశ్) జీవితంలో నిలిచిపోయే ఘట్టం" అని రాజమౌళి అన్నారు.

**మహేశ్‌బాబు: "ఇది నా డ్రీమ్ ప్రాజెక్ట్"**

ఈ సందర్భంగా మహేశ్‌బాబు మాట్లాడుతూ "ఈ స్టేజ్‌పై సాదాసీదాగా రావొద్దని రాజమౌళి చెప్పాడు. అందుకే ప్రత్యేకమైన కాస్ట్యూమ్ డిజైన్ చేశారు. ఈ గ్లింప్స్ చూసి నేనే షాక్ అయ్యానుదిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అయింది. నాన్నగారు ఎప్పుడూ నేను పౌరాణిక పాత్రల్లో బాగా కనిపిస్తానని చెప్పేవారు. ఆ మాటను ఈ సినిమాలో నిజం చేశాను. ఇది నా డ్రీమ్ ప్రాజెక్ట్. ఈ సినిమా విడుదలైనప్పుడు మొత్తం భారతదేశం గర్విస్తుంది" అన్నారు.

**కళాకారులు ు సాంకేతిక నిపుణులు**

కథానాయిక ప్రియాంక చోప్రా మాట్లాడుతూ ఈ స్థాయి దర్శకుడు, నటులతో కలిసి పని చేయడం అదృష్టమని పేర్కొన్నారు. అలాగే పృథ్వీరాజ్, సుకుమార్, ఎం.ఎం.కీరవాణి, రచయిత విజయేంద్రప్రసాద్ కూడా తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇటీవల మరణించిన తెలంగాణ ప్రజాకవి అందెశ్రీకి చిత్రబృందం నివాళులు అర్పించింది.



# తర్వాత సినిమా బోయపాటితో?

అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో పాన్ ఇండియా సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ అనుకున్న దానికంటే ముందే పూర్తి కానున్నదని సమాచారం. మరి ఈ సినిమా తర్వాత బన్నీ ఎవరితో చేస్తారు? అనేది ఇప్పుడు ఫిల్మ్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఇప్పటికే కొంతమంది దర్శకులతో బన్నీ సంప్రదింపులు కూడా మొదలుపెట్టినట్టు సమాచారం. ఆ వరుసలో బోయపాటి శ్రీను ముందున్నట్టు తెలిసింది. అట్లీ సినిమా తర్వాత అల్లు అర్జున్ నటించేది బోయపాటి దర్శకత్వంలోనే అని ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. అల్లు అర్జున్, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో 'సరైనోడు' సినిమా వచ్చింది. అప్పటివరకూ బన్నీ కెరీర్‌లో అదే పెద్ద హిట్. ఆ సినిమాకు సీక్వెల్ కూడా ఉంటుందని అప్పట్లో టాక్ నడిచింది. కానీ బన్నీ, బోయపాటి ఎవరి ప్రాజెక్టుల్లో వాళ్లు బిజీ అయిపోయారు. ప్రస్తుతం బోయపాటి 'అఖండ 2' వచ్చే నెలలో వచ్చేస్తున్నది. ఆ సినిమా తర్వాత ఆయన బన్నీ కథపైనే కసరత్తులు మొదలుపెడతారట. ఈలోపు అట్లీ సినిమా పూర్తి చేసి, ఏ మాత్రం ఆలస్యం చేయకుండా కొత్త సినిమా షూట్‌లోకి బన్నీ ఎంట్రీ ఇస్తారని అంతరంగిక వర్గాల సమాచారం.



# సంగీత్ శోభన్ ట్రెండీ లవ్‌స్టోరీ

సంగీత్‌శోభన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం శనివారం హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. పల్నాటి సూర్యప్రతాప్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ధీరజ్ మొగిలినేని, గిరిబాబు వల్లభనేని నిర్మిస్తున్నారు. ట్రెండీ లవ్‌స్టోరీతో ఈ సినిమాను తెరకెక్కించబోతున్నామని, 'ది గర్ల్‌ఫ్రెండ్'తో ఇటీవలే మంచి విజయాన్ని అందుకున్న నిర్మాత ధీరజ్ మొగిలినేని నిర్మిస్తున్న మూడో చిత్రమిదని, మరిన్ని వివరాలను త్వరలో వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి నిర్మాణ సంస్థ: ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్, రచన: లక్ష్మీభూపాల్, దర్శకత్వం: పల్నాటి సూర్యప్రతాప్.

# పూల వ్యాపారే నిర్మాత.. ఆశ్చర్యపోయాను: అర్జున్

యాక్షన్ కింగ్ అర్జున్, నటి ఐశ్వర్య రాజేశ్ కలిసి నటించిన చిత్రం 'మఫ్టీ పోలీస్' . దినేశ్ లక్ష్మణన్ దర్శకత్వం వహించారు. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ మిస్టరీ థ్రిల్లర్ మూవీ ఈ నెల 21న రిలీజ్ కానుంది. జీఎస్ ఆర్ట్స్ పతాకంపై అరుళ్‌కుమార్ నిర్మించిన ఈ చిత్రం పాన్ ఇండియా రేంజ్‌లో తమిళం, తెలుగు, కన్నడం, మలయాళం భాషల్లో విడుదల కానుంది. ఈ చిత్ర నిర్మాత కోయంబత్తూర్‌కు చెందిన పూల వ్యాపారి కావడం విశేషం. ఈ మూవీలో నటించిన ఐశ్వర్య రాజేశ్ మాట్లాడుతూ ఒక యధార్థ సంఘటన ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్ర కథను దర్శకుడు చెప్పినప్పుడే తన ఒళ్లు జలదరించిందన్నారు. ఈ చిత్రం ప్రేక్షకులకు మంచి అవగాహన కలిగించేవిధంగా ఉంటుందన్నారు. ఇలాంటి యధార్థ సంఘటనతో చిత్రాన్ని తెరకెక్కించిన దర్శకుడికి ధన్యవాదాలు తెలిపారు. నటుడు అర్జున్ నిజంగానే జెంటిల్‌మెన్ అని పేర్కొన్నారు. ఆయనతో కలిసి నటించడం మంచి అనుభవంగా పేర్కొన్నారు. ఈ చిత్రంలో తాను రెండు ఫైట్స్‌లో నటించినట్లు చెప్పారు.



PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com